

# మహబూబ్‌నగర్ వార్త

నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగులాంబ గద్వాల / నారాయణపేట


# పోలీస్ అమరులకు ఘన నివాళి

## మేమున్నాం..

◆ అధైర్య పడొద్దు అండగా ఉంటాం ◆ బాధిత కుటుంబాలకు ఎస్పీ జానకి భరోసా

◆ జెండా ఊపి ర్యాలీ ప్రారంభించిన డిఐజి ఎల్ఎస్ చౌహాన్

◆ మహబూబ్‌నగర్ జిల్లా పోలీస్ కార్యాలయ కవాతు

◆ మైదానంలో స్మృతి పరేడ్, ర్యాలీ, నివాళులు



మాట్లాడుతున్న ఇన్‌స్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ (డిఐజి) ఎల్ఎస్ చౌహాన్

**మహబూబ్‌నగర్ బ్యూరో, అక్టోబరు 21 ప్రభాతవార్త:** పోలీస్ అమరుల కుటుంబాలకు అండగా ఉంటామని, అధైర్య పడొద్దు అంటూ మహబూబ్ నగర్ ఎస్పీ జానకి ధరావత్ భరోసానిచ్చారు. పోలీసు అమరవీరుల స్మారక దినాన్ని పురస్కరించుకుని మహబూబ్‌నగర్ జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో మంగళవారం పోలీస్ ప్రధాన కార్యాలయం సమీపంలోని కవాతు మైదానంలో ఘనంగా స్మృతి పరేడ్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జోగులాంబ జోన్ 7 డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ (డిఐజి) ఎల్ఎస్ చౌహాన్ హాజరయ్యారు. జిల్లా ఎస్పి డి. జానకి నేతృత్వంలో ఈ వేడుకలు విజయవంతంగా నిర్వహించారు. దేశంలో గత సంవత్సరం కాలంలో విధి నిర్వహణలో ప్రాణాలు అర్పించిన 191 మంది పోలీసు అమరవీరుల పేర్లను జిల్లా ఎస్పీ డి.జానకి చదివి వినిపించారు. అనంతరం స్మృతి పరేడ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, ఈ రోజు మనం దేశానికి సేవ చేస్తూ ప్రాణ త్యాగం చేసిన నిజమైన వీరులను స్మరించుకుంటున్నామని, వారి త్యాగం ఎప్పటికీ మరచిపోలేనిది. వారి కుటుంబాలకు పోలీస్ శాఖ ఎల్లప్పుడూ తోడుగా ఉంటుందనిఅన్నారు. ఈ సందర్భంగాడిఐజి ఎల్.ఎస్.చౌహాన్ మాట్లాడుతూ, పోలీసు శాఖలో సేవ చేస్తూ ప్రాణాలు కోల్పోయినఅమరవీరులు దేశానికి అందించిన అత్యున్నత సేవలకు చిహ్నంఅని, వారి త్యాగంవల్లనే సమాజం శాంతియుతంగా సాగుతోం దన్నారు. ఈ రోజే కాదు, ప్రతిదినం వారి సేవలను గుర్తుచేసుకుంటూ మనం మరింత నిబద్ధతతో విధులు నిర్వహించాలి" అని చెప్పారు. ఈ కార్యక్రమంలో పోలీసు అమరవీరులకుటుంబ సభ్యులు పాల్గొన్నారు. వారి గౌరవార్థం ప్రత్యేక సమావేశం నిర్వహించి, వారిని కలిసి డిఐజి , ఎస్పీ ధైర్యం చెప్పారు. తదు పరి భాగంగా, పోలీసుశాఖ ఆధ్వర్యంలో ఘనమైన ర్యాలీ నిర్వహించారు.డిఐజి జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్ నుండి ఓల్డ్ బస్టాండ్ క్లాక్ టవర్ చౌరస్తా, రామ్ మందిర్ చౌరస్తా,గ్రంథాలయం మీదుగా పరదేశి నాయుడు సర్కిల్ వరకుర్యాలీ కొనసాగింది. పరదేశి నాయుడు విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. –మిగతా3లో..



పోలీస్ అమరవీరుల స్థూపానికి నివాళులర్పిస్తున్న వనపర్తి ఎస్పీ రావుల గిరిధర్

◆ ప్రపంచమంత నిద్రపోయినా మేల్కొని వుండే ఒకే ఒక్క వ్యక్తి పోలీస్ : వనపర్తి ఎస్పీ రావుల గిరిధర్

◆ పోలీసు అమరుల త్యాగాన్ని స్మరిస్తూ నివాళులు, కుటుంబ సభ్యులకు పరామర్శ

**వనపర్తి, అక్టోబరు 21 ప్రభాతవార్త:** పోలీస్ ఫ్లాగ్ డే"ను పురస్కరించుకొని పోలీసు పరేడ్ మైదానంలో స్మృతి పరేడ్ నిర్వహించి, అమరవీరుల స్థూపానికి పూలమాల వేసి ఎస్పీ రావుల గిరిధర్ ఘన నివాళి అర్పించారు. దేశ సరిహద్దు భద్రతలో సైనికుడు ఎంత కీలకమో, రాష్ట్ర భద్రతలో పోలీసు కూడా అంతే కీలకమని అన్నారు. పోలీసు అమరుల త్యాగం భావితరాలకు స్ఫూర్తిగా నిలుస్తుందని చెప్పారు. ప్రజా అవసరాల కోసం, సంరక్షణ కోసం ఏర్పడ్డ వ్యవస్థ, పోలీసు వ్యవస్థని జిల్లా ఎస్పీ అన్నారు. ఈ మేరకు మంగళవారం జిల్లా పోలీసు పరేడ్ మైదానంలో ఎస్పీ పోలీసుఅమరుల సంస్మరణ దినోత్సవం (ఫ్లాగ్ డే) కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ అమరవీరుల దినోత్సవ కార్యక్రమంలో వనపర్తి జిల్లా ఎస్పీ గౌరవ వందనం స్వీకరించి అమరుల పోలీసు కుటుంబ సభ్యులు, అధికారులు సిబ్బందితో కలిసి అమరవీరుల అమరవీరుల స్థూపానికి పూలమాలలు సమర్పించి శ్రద్ధాంజలి ఘటించి రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఎస్పీ అమరుల కుటుంబ సభ్యులను పేరుపేరునా పరామర్శించి శాలువాతో సన్మానించి చిరు కానుకలు అందజేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన స్మృతి పరేడ్ కు పరేడ్ కమాండర్‌గా రిజర్వ్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ వ్యవహరించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ సమాజంలో –మిగతా3లో..

## పోలీసుల సేవలు మరువలేనివి

◆ అమరుల త్యాగాలు, ఆశయాల సాధన దిశగా ముందుకు సాగాలి

◆ గద్వాల జిల్లా కలెక్టర్ బి. ఎం. సంతోష్



అమరవీరుల స్థూపానికి నివాళులర్పిస్తున్న కలెక్టర్ సంతోష్

**గద్వాల టౌన్ అక్టోబర్ 21, ప్రభాతవార్త:** విధి నిర్వహణలో భాగంగా సమాజంలో శాంతి భద్రతల పరిరక్షణకు, నిరంతరం తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా పోలీసులు చేస్తున్న సేవలు మరువలేనివని జిల్లా కలెక్టర్ బి. ఎం. సంతోష్ అన్నారు. మంగళవారం పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా గద్వాల పరేడ్ గ్రౌండ్లో నిర్వహించిన కార్యక్రమంలో ఎస్పీ శ్రీనివాసరావు, గద్వాల, అలంపూర్ ఎమ్మెల్యేలు బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి, విజయుడుతో కలిసి కలెక్టర్ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. మనదేశంలోని లడక్, సియాచిన్ భూభాగాన్ని ఆక్రమించేందుకు ప్రయత్నించిన చైనా సైనికుల ఎత్తుగడలను తిప్పికొట్టేందుకు 1959 అక్టోబర్ 21న పంజాబ్‌కు చెందిన డిఎస్పి కరం సింగ్ నేతృత్వంలోనే మన బలగాలు పోరాటం చేయగా పదిమంది జవాన్లు వీరమరణం పొందారన్నారు. వీరి త్యాగాలతో పాటు విధి నిర్వహణలో ఏటా కేంద్ర, రాష్ట్రాలకు చెందిన వివిధ పోలీస్ బలగాల వీర మరణాన్ని స్మరించుకుంటూ ప్రతి ఏటా అక్టోబర్ 21న పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని నిర్వహించుకోవడం జరుగుతోందన్నారు. వ్యక్తిగత జీవితం కన్నా సమాజ శ్రేయస్సు పరమావధిగా భావిస్తూ నిత్యం ప్రజా సేవలో మమేకమయ్యే పోలీసులు ఉన్నందునే మనమంతా ప్రశాంతంగా జీవించగలుగుతున్నామన్నారు. పండుగలు, ఇతర సెలవు రోజుల్లోనూ విధి నిర్వహనే కర్తవ్యంగా శ్రమించే పోలీసులు మనకెంతో గర్వకారణం అన్నారు.ప్రాణ త్యాగాలతో సమాజంలో స్వేచ్ఛ...ఎస్పీజిల్లా ఎస్పీ శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రతి ఏటా అసాంఘిక శక్తులతో ఎదురోడ్డి పోరాడే క్రమంలో ఎంతోమంది పోలీసుల ప్రాణ త్యాగాల వలన మన సమాజం స్వేచ్ఛ వాయువులు పీలుస్తోందని తెలిపారు. దేశానికి స్వాతంత్రం వచ్చిన సమయం నుంచి ఇప్పటిదాకా దేశంలో 45వేల మందికి పైగా వివిధ హోదాల్లో పనిచేస్తున్న పోలీసులు విధి నిర్వహణలో ప్రాణత్యాగాలు చేసినట్లు పేర్కొన్నారు.మన రాష్ట్రంలోనూ పలువురు ఎస్పీలు, –మిగతా3లో..





## విధి నిర్వహణలో పోలీసులు చేసిన త్యాగం స్ఫూర్తిదాయకం

◆ నారాయణపేట జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్

◆ పోలీసు అమరవీరుల త్యాగాలు చిరస్మరణీయం : జిల్లా ఎస్పీ డా. వినీత్

**నారాయణపేట, అక్టోబరు 21 ప్రభాతవార్త :** నారాయణపేట జిల్లా పోలీస్ పరేడ్ గ్రౌండ్ లో అమరవీరుల స్తూపం వద్ద విధి నిర్వహణలో అమరులైన అమరవీరుల త్యాగాన్ని స్మరిస్తూ అక్టోబర్ 21న పోలీస్ అమరవీరుల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్, జిల్లా ఎస్పీ డా.వినీత్, అదనపు ఎస్పీ రియాజ్ హుల్ హక్, డీఎస్పీ నల్లపు లింగయ్య, పోలీసులు నివాళులర్పించారు. కలెక్టర్ పోలీసుల త్యాగం భావితరాలకు స్ఫూర్తిదాయకమని ప్రజల రక్షణ కోసం పోలీసులు 24/ 7 పనిచేస్తారని తెలిపారు. ఎస్పీ మాటాడుతూ అమరులు నిరంతరం ప్రజల భద్రత కోసం త్యాగం చేసినందుకు గౌరవం తెలపడం మన బాధ్యత అని చెప్పారు. 1959 అక్టోబర్ 21న లడఖ్ సరిహద్దులో వీరోచితంగా ప్రాణాలర్పించిన సిఆర్‌పిఎఫ్ జవాన్ల స్మారకార్థం ఈ రోజును జరుపుతున్నామని తెలిపారు. జిల్లా పోలీసులు ర్యాలీ నిర్వహించి జోహార్ పోలీస్ అమరవీరులకు అంటూ ఘననివాళి అర్పించారు.



అమరవీరుల స్థూపం వద్ద నివాళులర్పిస్తున్న జిల్లా కలెక్టర్, ర్యాలీ నిర్వహిస్తున్న పోలీస్ అధికారులు

ఈ కార్యక్రమంలో అధికారులు పోలీస్ సిబ్బంది, స్థానికులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. అటువంటి త్యాగాలను గుర్తు చేసుకోవడం, అమరుల కుటుంబాలకు పూర్తి సహకారం అందించడం పోలీస్ శాఖ విధిగా కొనసాగుతుంది అన్నారు.

## తాగునీటికి ఇబ్బందులు రానీయొద్దు

● మహబూబ్‌నగర్ కలెక్టర్ విజయేంద్ర బోయి

● మున్సిపల్ మిషన్ భగీరథ అధికారులతో కలెక్టర్ విసి



వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడుతున్న కలెక్టర్ విజయేంద్ర బోయి

**మహబూబ్‌నగర్ బ్యూరో, అక్టోబరు 21 ప్రభాతవార్త:** మహబూబ్ నగర పాలక సంస్థ పరిధిలో ప్రజలకు ఇబ్బంది కాకుండా త్రాగు నీటి సరఫరాకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ విజయేందిరబోయి మున్సిపల్ అధికారులను ఆదేశించారు. మంగళవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం లోని విసి కాన్ఫరెన్స్ హాల్‌లో నగరపాలక సంస్థ మున్సిపల్ కమిషనర్ ,మున్సిపల్ ఇంజనీరింగ్ అధికారులు, మిషన్ భగీరథ ఇంజనీరింగ్ అధికారులు, టిఎస్ ఎస్‌పిడిసిఎల్ఎస్ఈ తో సమావేశం నిర్వహించి మహబూబ్‌నగర్ లో తాగునీటి సరఫరాపై సమీక్షించారు త్రాగు నీరు సరఫరా పైపు లైన్లు పగిలి వాటి స్థానంలో కొత్త వాటిని ఏర్పాటు చేయడం, విద్యుత్ సరఫరాలో, త్రాగు నీటి సరఫరాలో అంతరాయం తదితర విషయాలపై కలెక్టర్ చర్చించారు.ప్రజలకు త్రాగునీటి సరఫరాలో ఇబ్బందులు లేకుండా మున్సిపల్ ఇంజనీరింగ్ అధికారులు, విద్యుత్ సరఫరాలో సమస్యలు లేకుండా ఎస్‌పిడిసిఎల్ఎస్ఈ చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. మున్సిపల్ డిఈ, ఏఈ లు ప్రతి రోజు త్రాగు నీటి సరఫరా పై పర్యవేక్షణ చేయాలని కలెక్టర్ఆదేశించారు. సమావేశం లో మిషన్ భగీరథ ఎస్ఈ జగన్మోహన్, ఈఈ (గ్రిడ్) శ్రీనివాస్, మున్సిపల్ కమిషనర్ ప్రవీణ్ కుమార్ రెడ్డి, ఎస్‌పిడిసిఎల్ఎస్ఈ రమేష్, మున్సిపల్ డిఈ విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## గతంలో బస్సు వచ్చేది.. ఇప్పుడు రావడం లేదు..?

● బస్సు సౌకర్యం లేకపోవడంతో పాఠశాలకు నడుచుకుంటూ వెళ్తున్న విద్యార్థులు

**ధన్వాడ, అక్టోబరు 21 ప్రభాతవార్త :** ధన్వాడ మండలంలోని మంత్రోని పల్లి గ్రామనికి గతంలో బస్సు సౌకర్యం ఉండేది. కానీ రెండు సంవత్సరాల నుంచి బస్సు రావడం లేదని విద్యార్థులు పై చదువుల నిమిత్తం పక్క గ్రామానికి రోజు నడుచుకుంటూ వెళ్తుంటామని వర్షాలు కురిసినప్పుడు పుస్తకాలు తడిచిపోతుంటాయని విద్యార్థులు ఆవేదన చెందుతున్నారు. అదేవిధంగా స్కూల్‌కి సమయానికి చేరుకోలేకపో తున్నామని చదువుల పట్ల వెనుకబడి పోతున్నామని వేసవికాలంలో ఎండలు వడదెబ్బలకి అనారోగ్యాల పాలవుతున్నామని విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో మాదిరిగానే మా గ్రామానికి బస్సు సౌకర్యాన్ని కల్పించండి అని విద్యార్థులు, గ్రామ ప్రజలు కోరుతున్నారు గ్రామానికి బస్సు రాకపోతే పడే కష్టాలు అంతా ఇంతా కాదు. బస్సు అనేది గ్రామ ప్రజల జీవనంలో ఒకముఖ్యమైన సౌకర్యం. అది కేవలం ప్రయాణానికి మాత్రమే కాదు విద్య, ఆరోగ్యం,ఉపాధి, జీవనోపాధి కోసం కూడా అవసరం.బస్సు రాకపోతే గ్రామ ప్రజలు ఎన్నో కష్టాలు ఎదుర్కోవాల్సి వస్తుంది. విద్యార్థులు స్కూల్‌కి లేదాకాలేజీకి వెళ్లడానికి పిల్లలు కిలోమీటర్ల దూరం నడవాలి. వర్షాలు,వేడి, చలిలోచాలా కష్టాలు పడుతున్నారు.చాలా మంది విద్యార్థులు చదువు మానేస్తారు లేదా తరచుగా ఆలస్యంగా చేరు తారు. పరీక్షలకు సకాలంలో చేరలేక,విద్యా ఫలితాలు దెబ్బతింటాయి.అందుకే ప్రతి గ్రామానికి సకాలంలో బస్సు సౌకర్యం ఉండడం చాలా అవసరం. విద్యార్థుల భవిష్యత్తు, గ్రామ అభివృద్ధి, రవాణా సౌకర్యంపైనే ఆధారపడి ఉంది.



## కురుమయ్యా.. నీ కొండకు వస్తున్నామయ్యా

● తిరుమల వెంకన్న ప్రతిరూపమే శ్రీకురుమతి స్వామి

● నేటి నుంచి బ్రహ్మోత్సవాలు ప్రారంభం

● 26న అలంకార ఉత్సవం, 28వ ఉద్దాల మహోత్సవం





జాతర మైదానంలో వెలసిన దుకాణ సముదాయాలు

**మహబూబ్‌నగర్ (చిన్న చింతకుంట) అక్టోబరు 21 ప్రభాతవార్త :** పాలమూరు పల్లెబిడ్డల ఇలవేల్పు.. పేదల తిరుపతిగా పేరుగాంచిన అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకుడైన శ్రీ కురుమూర్తి స్వామి బ్రహ్మోత్సవాలు నేటినుంచి అంగరంగ వైభవంగా ప్రారంభం కానున్నాయి. ఈ బ్రహ్మోత్సవాలలో నేడు స్వామి వారి కళ్యాణ మహోత్సవం, 26న స్వామివారికి అలంకరణ మహోత్సవం, ఉత్సవాల లో ప్రధాన ఘట్టమైన కార్తిక శుద్ధ సప్తమి రోజున జరిగే ఉద్దాల వేడుకలలో స్వామివారి పాదుకలను తాకి పరవశించేందుకు భక్తులు కురుమయ్య..నీ కొండకు వస్తున్నామయ్యా అంటూ తరలి వచ్చేందుకు సిద్ధమవుతున్నారు.

### స్వామివారి ఆలయ చరిత్ర...

ఆకాశరాజు కూతురు పద్మావతి దేవిని శ్రీనివాసుడు వివాహమాడెందుకు తన అన్న గోవిందరాజును భరోసా పెట్టి కుబేరుడుతో అప్పుగా ధనం తీసుకుంటాడు.కొంతకాలమైనా స్వామివారు అప్పు చెల్లించకపోవడంతో కుబేరుడు స్వామివారిని అప్పు తీర్చాలని ఒత్తిడి తెస్తాడు. దీంతో తన మనసు కలత చెంది ఆయన ప్రతిరూపాన్ని అక్కడే వదిలి అర్ధరాత్రి ఎవ్వరికి చెప్పకుండా ఉత్తర దిశగా కాలినడకన పయనమై వస్తారు. పాలమూరు జిల్లా గుండాల జలపాతం వద్ద (కృష్ణా నదిలో) స్వామివారు స్నానం చేస్తారు. అప్పటివరకు తెలుపు రంగులో ప్రవహించే కృష్ణమ్మ స్వామి వారు స్నానం చేసిన తర్వాత ఏకంగా నీలి వర్ణంలో మారుతుంది. దీంతో ఆయన కృష్ణా అంటూ సంబోధిస్తారు. ఆయన పిలుపుతో సంతోషపడ్డ గంగాదేవి స్వామివారికి ప్రత్యక్షమైపాదాలు కందిపోకుండా పాదుకలను బహుకరిస్తుంది.(జాతరలో ఉద్దాలమహోత్సవం ప్రధానఘట్టం)అనంతరం నిర్మానుష్యంగా ఉన్న కురుమూర్తి ఏడుకొండలకు స్వామి వారు చేరుకొని సేద తీరుతారు.స్వామివారి జాడను తెలుసుకొంటూ పద్మావతిదేవి కురుమూర్తి కొండలకు చేరుకుంటుంది. తిరుమలకు రావాలని స్వామివారిని ప్రాధేయపడుతుంది. చివరికి స్వామి ని ఒప్పించి తమ ఇద్దరి ప్రతిరూపాలను దేవరగట్టు కాంచన గుహలో వదిలి తిరుమల కు వెళ్తారని చరిత్ర చెబుతుంది. అందుకే శ్రీ కురుమూర్తి వాసుడిని ఏడుకొండల వెంకన్న ప్రతిరూపంగా భక్తులు కొలుస్తారు.

### 26న అలంకారోత్సవం..

ఈబ్రహ్మోత్సవాలలో స్వామివారికి ముక్కెర వంశపు రాజులు బహుకరించిన బంగారు ఆభరణాలను అలంక రించడం ఇక్కడ ఆనవాయితీ. ఈనెల 26న వనపర్తి జిల్లా ఆత్మ కూర్ ఎస్బిహెచ్ బ్యాంకులో ప్రత్యేక లాకర్‌లో భద్రపరిచిన స్వామి వారి ఆభరణాలకు ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం పోలీసు బందోబస్తు నడుమ కొత్తపల్లి, దుప్పల్లి మీదుగా పాలమూరు జిల్లా అమ్మాపూర్ కు చేర్చుతారు. అక్కడ ముక్కెరవంశపు రాజవంశీయులు, సంస్థానాదిశులు రాజాసోం భూపాల్ స్వగృహంలో స్వామి వారి ఆభరణాలకు ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం అక్కడ నుంచి కాలినడకన ఆభరణాలను శ్రీకురుమూర్తి కొండకు చేరుస్తారు. ఈ కార్యక్రమం అత్యంత వైభవంగా కొనసాగుతుంది.

### బ్రహ్మోత్సవాలలో స్వామివారి సేవలు..

శ్రీ కురుమూర్తి స్వామి బ్రహ్మోత్సవాలు నేటి నుంచి నవంబర్ 7 వరకు కొనసాగులున్నాయి. ఈ బ్రహ్మోత్సవాలలో శ్రీదేవి భూదేవి సమితుడైన శ్రీకురుమూర్తి స్వామి వివిధ వాహన సేవలో ఊరేగుతూ భక్తులకు దర్శనమిస్తారు. 22న స్వామివారి కల్యాణ మహోత్సవం, సాయంత్రం మయూర వాహన సేవ. 23న హంస వాహన సేవ 24న శేష వాహన సేవ 25న గజవాహన సేవ 26న శ్రీ కురుమూర్తి స్వామి కి అలంకార మహోత్సవం రాత్రికి స్వామి వారు అశ్వవాహన సేవ పై ఊరేగుతారు 27న హనుమద్వహన సేవ 28న బ్రహ్మోత్సవాలు ప్రధాన ఘట్టమైన యుద్దాల మహోత్సవం రాత్రికి శ్రీదేవి భూదేవి సమతుడైన స్వామి వారు గరుడ వాహన సేవ పై ఊరేగుతూ భక్తులకు దర్శనమిస్తారు. నవంబర్ 7 వరకు బ్రహ్మోత్సవాలు కొనసాగుతాయి. –మిగతా3లో..

## విద్యార్థుకు మెరుగైన విద్యా బోధన అందించడమే లక్ష్యం

● గణిత, భౌతిక, రసాయన శాస్త్రాల డిజిటల్ పాఠ్యాంశాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలి : డీఈఓ రమేష్ కుమార్



విద్యార్థులకు అందిస్తున్న భోజనాన్ని పరిశీలిస్తున్న డీఈఓ రమేష్‌కుమార్

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, అక్టోబర్ 21 ప్రభాతవార్త:** కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాలు, ప్రభుత్వ పాఠశాల విద్యార్థులను అత్యుత్తమంగా తీర్చిదిద్దేందుకు విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వం, ఖాన్ అకాడమీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న గణితం, జీవశాస్త్రం, భౌతిక శాస్త్రం ఆన్లైన్ పాఠ్యాంశాలను పక్కాగా నిర్వహించాలని నాగర్ కర్నూల్ జిల్లా విద్యాశాఖ అధికారి ఏ.రమేష్ కుమార్ ఉపాధ్యాయులను ఆదేశించారు. మంగళవారం నాగర్‌కర్నూల్ పట్టణ పరిధిలోని నాగనూల్ కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని జిల్లా బాలిక విద్యాభివృద్ధి అధికారిని, కేజీబీవీల పర్యవేక్షణ అధికారిని శోభారాణితో కలిసి డీఈఓ రమేష్‌కుమార్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. కేజీబీవీలో తరగతి గదులను, విద్యార్థినిలకు కల్పిస్తున్న మౌళిక సదుపాయాల తీరును, రోజువారీగా అందిస్తున్న భోజనం సదుపాయాలను వంట సామాగ్రిని ఆయన పరిశీలించారు. ప్రభుత్వం నూతనంగా అమలు పరుస్తున్న మెనూ ప్రకారం భోజనాన్ని విద్యార్థులకు అందించాలి, కేజీబీవీలో చదువుతున్న విద్యార్థినిలకు మెరుగైన విద్యా బోధన అందించడమే లక్ష్యంగా ఉపాధ్యాయులు పనిచేయాలని సూచించారు. విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలను పరిశీలించి,ఉపాధ్యాయులకు పలు సూచనలు చేశారు. పదవ తంగతి విద్యార్థులకు ఖాన్ అకాడమీ వెబ్‌సైట్‌లో మ్యాథ్స్, జీవశాస్త్రం, భౌతిక శాస్త్రాల పాఠ్యాంశాల వీడియోలు, డిజిటల్ వర్క్ షీట్లు బోధన పద్ధతులను డీఈఓ విద్యార్థినీలతో కలిసివిన్నారు. డీఈఓ మాట్లాడుతూ కేజీబీవీల విద్యార్థినిల్లో సృజనా త్మకత, నైపుణ్యాలను మెరుగుపరచడానికి,రాష్ట్ర ప్రభుత్వం ఖాన్‌అకాడమీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఆధునిక టెక్నాలజీతో అంది స్తున్న పాఠ్యాంశాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని, రానున్న ఇంటర్మీడియట్, ఎస్సెస్సీ పరీక్షల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచేలా విద్యార్థులు ఇప్పటినుండే ప్రణాళికబద్ధంగా చదివి అత్యుత్తమ ప్రతిభ కనబరిచేలా కృషిచేయాలని ఆయన సూచించారు.

## ఊరూరా దీపావళి వేడుకలు

-పటాసుల మోతలు.. తారా జువ్వల సవ్వడులు

-ఇంటింటా ఘనంగా ధనలక్ష్మి, అష్టలక్ష్మీల ప్రత్యేక పూజలు



**భూత్పూర్, అక్టోబర్21, ప్రభాతవార్త:** నరక చతుర్థశి,దీపావలి పండుగ వేడుకలు భూత్పూర్ పట్టణ,గ్రామీణ ప్రాంతాలలో ప్రజలు,వివిధ పార్టీల నాయకులు, యువతీయువకులు,బాలబాలికలు ఘనంగా నిర్వహించారు.ఇంటింటా దీపాలవరుస సందడి చేశాయి.పటాసుల మోతలు,నింగికెగిసే తారా జువ్వల సవ్వడులు,మిరుమిట్లు గొలిపే మతాబుల గుబాళింపులు,పూల సురబాణా(ఫుల్‌జెడీ)లతో బాలల ఆనందహేల చెప్పనలవికాదు.దీపావళి అంటేనే శుచి, శుభ్రతలు,కొత్తవస్తువుల ఆవిష్కరణలకు మారుపేరుగా నిలుస్తుంది.వర్తక,వ్యాపారులు తమ వ్యాపా రాలకు కొత్త ఒరవడిగా నూతన జమాబంధీ లెక్కలు ఆరంభిస్తారు.వ్యాపారస్తులు ప్రత్యేకంగా ధనలక్ష్మి పూజలు నిర్వహిస్తారు.ఇళ్లల్లో మహిళలు, నోములు,వ్రతాలు నిర్వహించి ప్రత్యేకించి లక్ష్మి పూజలు నిర్వహించారు.దీపావళి సందర్భంగా వైష్ణవాలయాలు,శివాలయాలు ప్రత్యేకం గా రంగురంగుల మిరుమిట్లుగొలిపే దీపకాంతులతో సర్వాంగసుందరంగా తీర్చిదిద్దారు.భూత్పూర్ పట్టణంలోని పలు వ్యాపారసంస్థలు,ఆలయాలు అందంగా అలంకరించారు.పట్టణానికి చెందిన వివిధ పార్టీల నాయకలు దీపావళి సంబురాలు ఘనంగా నిర్వహించారు.పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు లిక్కి నవీన్‌గౌడ్,బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు,మున్సిపల్ మాజీ చైర్మన్ సత్తూర్ బస్వ రాజ్‌గౌడ్‌లతో పాటు పలు పార్టీల నాయకులు లిక్కి విజయ్‌గౌడ్,సత్తూర్ నారాయణ గౌడ్, టిమురళిధర్‌గౌడ్,మేకల సత్యనారాయణ,తూము శ్రీనివాస్‌రెడ్డి,కెంద్యాల మశ్చీందర్, ఆగిరి రవి,సత్తూర్ సురేష్‌గౌడ్,గడ్డం ప్రేమ్ కుమార్‌లతో పాటు బీజేపీ నుంచి సత్తూర్ సత్తయ్యగౌడ్,కెంద్యాల శ్రీనివాసులు(ఐదిండ్ల శ్రీను),టి నరేందర్‌గౌడ్ తదితరులతో పాటు పట్టణ పరిధిలోని గోప్లాపూర్,అమిస్తాపూర్,సిద్దయ్యపల్లి,డబుల్‌బెడ్ కాలనీ, నల్లగుట్టతండా,నక్కలబండ తండా,మీట్యతండా, గోపాల్‌తండా, బండమీదితండా, నర్సింగాపూర్,శేర్పల్లి(బి)లలో,రూరల్ పరిధిలోనిఅన్నాసాగర్,తాటికొండ,ఇప్పలపల్లి, రావులపల్లి,హస్నాపూర్,శేర్పల్లి,పోతులమడుగు,సుక్యాతండా,కొత్తమొల్గర,పాతమొల్గర,వెల్కిచర్ల,మద్దిగట్ల,భట్టుపల్లి,భట్టుపల్లి తండా,ఏవీఆర్‌కాలనీ,కరివెన.కొత్తూరు, తాటిపర్తిలలో నాయకులు,ప్రజలు,ఆయా పార్టీల కార్యకర్తలు, యువతీయువకులు, బాలబాలికలు దీపావళి వేడుకలు ఘనంగా నిర్వహించారు.మద్దిగట్లలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కేసిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి,మాజీ ఎంపిపి కదిరే శేఖర్‌రెడ్డి,సింగిల్ విండో చైర్మన్ కదిరే అశోక్‌రెడ్డి,బీజేపీ రాష్ట్ర నాయకుడు కూచుకుల్ల రవీందర్‌రెడ్డిలు,పోతులమడుగులో జిల్లా మత్స్యకార సంఘం మాజీ అధ్యక్షుడు మనెమోని సత్యనారాయణ,సుక్యాతండాలో మండలకాంగ్రెస్ఎస్టీసెల్ అధ్యక్షుడు హరియానాయక్ దీపావళి వేడుకలు నిర్వహించారు.

## క్రీడాకారులు గెలుపు ఓటములను సమానంగా స్వీకరించాలి

ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి, రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేనారెడ్డి



మహబూబ్‌నగర్ విన్నర్ జట్టుకు బహుమతులను అందజేస్తున్న ఎమ్మెల్యే, స్పోర్ట్స్ చైర్మన్

**రాజాపూర్, అక్టోబరు 21 ప్రభాతవార్త:** విద్యార్థినీ విద్యార్థులు క్రీడల పట్ల మక్కువ పెంచెకుంటూ క్రీడల్లో రాణించాలని, ఆటా పోటీల్లో గెలుపు ఓటములను సమానంగా స్వీకరించాలని జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి, రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేనారెడ్డి అన్నారు. సోమవారం రాజాపూర్ మండలం తిర్మలాపూర్ గ్రామంలో గత మూడురోజులుగా కొనసాగిన రాష్ట్ర స్థాయి బాలికల అండర్ 17 ఎస్‌జీఎఫ్ వాలీబాల్ టోర్నమెంట్ ముగింపు కార్యక్రమానికి వారు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఎమ్మెల్యే, స్పోర్ట్స్ చైర్మన్‌మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం క్రీడలను –మిగతా3లో..

## కస్తూర్బా విద్యాలయంలో కంప్యూటర్లు ఏర్పాటు



కొత్త కంప్యూటర్లను ఏర్పాటు చేసిన ఎంఈఓ అమీర్ పాషా

**గద్వాల టౌన్ అక్టోబర్ 21, ప్రభాతవార్త;** ఇటిక్యాల ఉమ్మడి మండలంలోని కొత్త ఎర్రవల్లి మండల కేంద్రంలో గల కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో విద్యార్థినీలకు కంప్యూటర్ల ద్వారా తరగతులు నిర్వహించేందుకు మంగళవారం కొత్త కంప్యూటర్లను జిల్లా కలెక్టర్ బి.యం సంతోష్ ఆదేశాల మేరకు కొత్త కంప్యూటర్లను ఏర్పాటు చేశారు.అయితే ఎర్రవల్లి కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని గత వారంలో జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేసిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలోనే జిల్లా కలెక్టర్ బి.యం సంతోష్ తనిఖీ చేసిన సమయంలో పాఠశాలలో కంప్యూ టర్లు మంజూరు అయినప్పటికీ తరగతులు నిర్వహించకపోవడంపై కేజీబీవీ ప్రత్యేక అధికారి స్వర్ణలత ను ప్రశ్నిస్తూ అలాగే జిల్లాలోని అన్ని కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయాలలో బాలికలకు కంప్యూటర్ తరగతులు నిరంతరంగా నిర్వహించాలని, ఎటువంటి సమస్యలు ఉన్నా వెంటనే పరిష్కరించాలని జిల్లా సెక్టోరియల్ అధికారి హంపయ్యకు ఆదేశాలు జారీ చేశారు. దీంతో జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లా సెక్టోరియల్ అధికారి హంపయ్య,మండల విద్యాధికారి అమీర్ పాష నేతృత్వంలో ,ఎర్రవల్లి మండల ఎంఐఎస్ కోఆర్డినేటర్ ఖాజా మరియు సిఆర్‌పి రాణిమ్మ తదితరులు కలిసి కొత్త కంప్యూటర్లను ఇన్‌స్టాల్ చేసి బాలికలకు కంప్యూటర్ల ద్వారా తరగతులను నిర్వహించేందుకుగానుఉపయోగంలోకి తీసుకువచ్చారు.ఈ సందర్భంగా విద్యార్థినిలు జిల్లా కలెక్టర్‌కు కృతజ్ఞతలు, అభినందనలు తెలిపారు. కేజీబీవీ ప్రత్యేక అధికారి స్వర్ణలత, అలాగే ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## దివ్య కాంతుల మధ్య ఘనంగా దీపావళి

**ఉప్పునుంతల, అక్టోబరు 21 ప్రభాతవార్త :** మండలంలో దీపావళి పర్వదినాన్ని సోమ, మంగళ వారాల్లో ప్రజలు ఘనంగా జరుపుకున్నారు.మహిళలు వేకువజామున లేచి తలంటూ స్నానాలు చేసి నూతన వస్త్రాలు ధరించి దివ్యకాంతుల మధ్య లక్ష్మీపూజ చేశారు. ఇక చెడుపై మంచి జరగాలని విజయానికి ప్రతీకగా ఇండ్ల ముందు టపాసులు కాల్చారు.గ్రామాలలో కేదారేశ్వర పూజలు నిర్వహించారు.అనంతరం దివ్య కాంతుల మధ్య టపాసులను కాల్చారు.నేటి నుంచి కార్తీక మాసం ప్రారంభం. మండలంలోని ఉప్పునుంతల, వెల్టూరు, పెనిమెళ్ళ, తాడూరు, మామిళ్ళపల్లి, లక్ష్మాపూర్ తదితర గ్రామాలలో ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## సీఎం రేవంత్‌రెడ్డిని కలిసిన ఎమ్మెల్యే జీఎంఆర్



**భూత్పూర్,అక్టోబర్ 21,ప్రభాతవార్త :** దేవరకద్ర ఎమ్మెల్యే గవినోళ్ల మధు సూధన్‌రెడ్డి(జీఎంఆర్) రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డిని కలిసి దీపావళి ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు. తమ ప్రభుత్వ హయాంలో ప్రవేశపెడు తున్న ప్రజా సంక్షేమ పథకాల అమలుతో రాష్ట్రం సుభిక్షంగా ఉంటూ అభివృద్ధిలో ముందుడాలని ఆశిస్తు సీఎంకు పుష్పగుచ్ఛం అందించి ఎమ్మెల్యే జీఎంఆర్ ప్రత్యేక అభినందనలు తెలిపారు.

## 23న నిరుద్యోగ యువతకు జాబ్ మేళా

**గద్వాల టౌన్ అక్టోబర్ 21, ప్రభాతవార్త:** జోగులాంబ గద్వాల జిల్లాలోని నిరుద్యోగ యువతకు వివిధ కంపెనీలలో శిక్షణ , ఉపాధి కల్పించుటకు జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా ఉపాధి కల్పనాధికారి ప్రియాంక ఒక ప్రకటనలో తెలిపారు. ఈ జాబ్‌మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా ఉపాధి కల్పనాధికారి ప్రియాంక ఒక ప్రకటనలో తెలిపారు. ఈ జాబ్ మేళా జిల్లా ఉపాధి కల్పన శాఖ ఆధ్వర్యంలో ఈ నెల 23 వ తేదీన ఉదయం 11:00 గంటల నుండి 2:00 గంటల వరకు ఐ డిఓసి లోని ఎఫ్ 30/1 కలెక్టరేట్ నందు నిర్వహించనున్నట్లు తెలిపారు. జాబ్‌మేళాలో పాల్గొనే నిరుద్యోగులు 18 నుండి 35 సంవత్సరాల వయసు కలిగి, విద్యార్హత ఎస్ఎస్సి, ఇంటర్, ఏదైనా డిగ్రీ కలిగి ఉండాలని అన్నారు, జాబ్ మేళాలో ఎంపికైన నిరుద్యోగులకు శిక్షణ అనంతరం కర్నూ లు, గద్వాల, ఐజ లోని పుష్కల్ ఆగ్రోటిక్ లిమిటెడ్, బజాజ్ చేతక్ ఈ.వి.షో రూం కంపెనీల లో ఉద్యోగ అవకాశాలు కల్పించబడునని తెలిపారు. ఈ అవకాశాన్ని జిల్లా నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ఉపాధి కల్పనాధికారి ప్రియాంక కోరారు.

## గాయత్రి యజ్ఞం, హనుమాన్ చాలీసా కార్యక్రమం



**జడ్చర్ల అక్టోబర్ 21, ప్రభాతవార్త:** భక్త మహాశయులకు ఆహ్వానం 22. 10 .2025 బుధవారం ఉదయం 7 గంటల 30 నిమిషాలకు జడ్చర్ల బాదేపల్లి గోరెడ్డిపల్లి రోడ్డులో గల పొట్టిగుట్టపై వెలసిన శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి దేవాలయం ముందు ఆర్య సమాజ సభ్యులు మరియు భక్త మహాశయులచే లక్ష్మీ సూక్త సహిత గాయత్రి యజ్ఞము హనుమాన్ చాలీసా భజన కార్యక్రమం నిర్వహించబడును. ఈ కార్యక్రమంలో పాల్గొని శ్రీలక్ష్మీనరసింహస్వామి వారి అనుగ్రహం పొందగలరని ఆర్య సమాజ సభ్యులు తెలిపారు.

## పోలీస్ అమరవీరుల త్యాగాలు మరువలేం



పోలీస్ అమరవీరుల స్థూపం వద్ద నివాళులర్పిస్తున్న ఉప్పునుంతల ఎస్సై వెంకట్ రెడ్డి

**ఉప్పునుంతల,అక్టోబర్ 21, ప్రభాతవార్త:** శాంతి భద్రతల పరిరక్షణ కోసం విధి నిర్వహణలో అసలు బాసిన హోలీ సమరవీరుల త్యాగాలు మరువలేవని ఉప్పునుంతల ఎస్సై వెంకట్ రెడ్డి అన్నారు. మంగళవారం పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా జరిగిన వేడుకలో పాల్గొన్నారు. అనంతరం పోలీసు అమరవీరుల స్థూపం వద్ద ఘనంగా నివాళులు అర్పించారు. రైటప్: పోలీస్ అమరవీరుల స్థూపం వద్ద నివాళులర్పిస్తున్న ఉప్పునుంతల ఎస్సై వెంకట్ రెడ్డి పోలీస్ అమరవీరుల త్యాగాలు మరువలేం ఎస్సై వెంకట్ రెడ్డి ఉప్పునుంతల, అక్టోబర్ 21(ప్రభాత వార్త ) శాంతి భద్రతల పరిరక్షణ కోసం విధి నిర్వహణలో అసలు బాసిన హోలీ సమరవీరుల త్యాగాలు మరువలేమని ఉప్పునుంతల ఎస్సై వెంకట్‌రెడ్డి అన్నారు.మంగళవారం పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా జరిగిన వేడుకలో పాల్గొన్నారు. అనంతరం పోలీసు అమర వీరుల స్థూపం వద్ద ఘనంగా నివాళులు అర్పించారు.

## ఉర్సు ఉత్సవంలో పాల్గొన్న వనపర్తి ఎమ్మెల్యే

**పెబ్బేరు, అక్టోబరు 21 ప్రభాతవార్త:** పెబ్బేరు పట్టణంలో ముస్లిమ్ మైనారిటీ యూత్ ఆధ్వర్యంలో నిర్వహించిన 39వ ఉర్సె షరీప్ ఉత్సవం హజ్రత్ షేఖ్ అలీషా చిస్తి అల్‌ఖాద్రీ మీర్ జాయి సుల్తానీ అసది హారుని మదని రెహ్మతుల్లా అల్తె ( షేఖ్ అలీషా తాతయ్య) ఉర్సు ఉత్సవంలో సోమవారం వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన చాదర్ తలపై మోస్తూ వచ్చి దర్గా లోపల సమర్పించారు. అనంత ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామాల్లో నిర్వహించే ఇలాంటి ఉర్స్ ఉత్సవాలు గ్రామదేవతల పండుగలు ప్రజల ఐక్యతను చాటి చెబుతా యన్నారు.పల్లెల్లో సర్వమత సమ్మేళనంగా అందరూ అన్ని పండుగలను జరుపుకుంటారని ఈ విధమైన పండగల ద్వారా కొత్త వ్యక్తుల మధ్య సైతం స్నేహబంధం ఏర్పడుతుందన్నారు. అనంతరం భక్తులకు ఆయన అన్న ప్రసాదాన్ని పంచిపెట్టారు. కార్యక్రమంలో పెబ్బేరు వ్యవసాయ మార్కెట్ యార్డ్ అధ్యక్షురాలు ప్రమోదిని రెడ్డి, ఉపాధ్యక్షులు విజయవర్ధన్‌రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీనివాస్‌గౌడ్, రంజిత్ కుమార్, సురేందర్ గౌడ్, వెంకటేష్ సాగర్, యాపర్ల రాంరెడ్డి, యుగేందర్ రెడ్డి, మైనార్టీ నాయకులు షకీల్, మత పెద్దలు, పట్టణ మాజీ కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# ఉపాధ్యాయుడిగా మారిన కలెక్టర్

### పదో తరగతి పరీక్షలో వంద శాతం ఫలితాలను సాధించాలి : గద్వాల జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్



విద్యార్థులకు బోధన చేస్తున్న కలెక్టర్ సంతోష్

**గద్వాల టౌన్ అక్టోబర్21 , ప్రభాతవార్త:** గట్టు మండలంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్ ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. అనంతరం ఉపాధ్యాయునిగా మారి విద్యార్థులకు పాఠాలు బోధించారు. పదవ తరగతి పరీక్షల్లో వంద శాతం ఫలితాలను సాధించేందుకు ఇప్పటి నుంచే పాఠాలను శ్రద్ధగా విని,అర్థం చేసుకుని క్రమశిక్షణతో కృషి చేయాలని కలెక్టర్ విద్యార్థులను ప్రేరేపించారు.మంగళవారం గట్టు మండలంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయ పాఠశాలలోని తరగతి గదులు, వంటగది, మధ్యాహ్న భోజనం నాణ్యత, పరిసరాలను పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టర్ పదవ తరగతి విద్యార్థులతో ఇంటరాక్ట్ అయ్యి, విద్యార్థులకు మానవ అభివృద్ధి సూచిక, స్థూల జాతీయోత్పత్తి, రాజ్యాంగ ప్రస్తావన, పరిశ్రమలు, వ్యవసాయం, సేవా రంగాలు, ఆదాయం,సమానత్వం వంటి సాంఘిక శాస్త్రంలోని వివిధ అంశాలను వివరంగా వివరించారు. విద్యార్థులు పాఠ్యాంశాలను అర్థం చేసుకుని సక్రమంగా చదవాలని సూచించారు.పదవ తరగతి పరీక్షల్లో వందశాతం ఫలితాలను సాధించాలన్నారు. ఉపాధ్యాయులు సబ్జెక్టులలో వెనుకబడిన విద్యార్థులను గుర్తించి వారిపట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా విద్యార్థుల హాజరును స్వయంగా పరిశీలించారు. విద్యార్థుల హాజరును సాంకేతికంగా పర్య వేక్షించేందుకు ఫేషియల్ రికగ్నిషన్ వ్యవస్థను నిత్యం వినియోగించాలని అన్నారు. కంప్యూటర్ ల్యాబ్‌ను పరిశీలించి, అన్ని కంప్యూటర్లు సక్రమంగా పనిచేయాలని,ఒక వారంలో విద్యార్థులకు ఉపయోగకరంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. విద్యార్థులు ఆరోగ్యంగా ఉండేందుకు మెనూ ప్రకారం ప్రతి రోజు పౌష్టికాహారం ఇవ్వాలని, ఆహార పదార్థాలు నాణ్యంగా ఉండేలా చూడాలన్నారు. విద్యార్థులకు నాణ్యమైన బోధన, రుచికరమైన ఆహారం,వారిఆరోగ్యం విషయంలో నిర్లక్ష్యం తగదని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఎంఈఓచెన్నయ్య,ఉపాధ్యాయులు,విద్యార్థులు,తదితరులు పాల్గొన్నారు.

## గట్టు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో కలెక్టర్ ఆకస్మిక తనిఖీలు



ఆసుపత్రికి వచ్చిన పేషెంట్లతో మాట్లాడుతున్న కలెక్టర్ సంతోష్

**గద్వాల టౌన్ అక్టోబర్ 21, ప్రభాతవార్త:** ప్రజలకు అత్యుత్తమ వైద్య సేవలు అందించేందుకు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్ వైద్య శాఖ అధికారులకు ఆదేశించారు. మంగళవారం గట్టు మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో కలెక్టర్ ఆకస్మిక తనిఖీ నిర్వహించారు.ఈ సందర్భంగా ఆరోగ్య కేంద్రంలో ప్రజలకు అందుతున్న వైద్య సేవలు, సిబ్బంది పనితనం, అందుబాటులో ఉన్న సదుపాయాలను పరిశీలించి, అవసరమైన మార్గదర్శక సూచనలు ఇచ్చారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధిలో సహజ ప్రసవాల సంఖ్యను పెంచే విధంగా ప్రత్యేక దృష్టి పెట్టాలని, గర్భిణీ స్త్రీల ఏ.ఎన్.సి. రిజిస్ట్రేషన్, చెక్ అప్ వంద శాతం పూర్తిచేయాలని కలెక్టర్ చెప్పారు. ప్రత్యేకంగా గర్భిణీ స్త్రీల ఆరోగ్యంపై శ్రద్ధ చూపి,హై రిస్క్ గర్భిణీలను ముందుగానే గుర్తించి తగిన వైద్య జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ట్యూబర్ క్లోసిస్,మధుమేహం, రక్తపోటు స్క్రీనింగ్ టెస్టులు వంద శాతం పూర్తి చేయాలని ఆదేశించారు. ఔట్ పేషెంట్, ఇన్ పేషెంట్ రోగులపై ప్రత్యేక దృష్టి పెట్టి, వారికి మెరుగైన, సౌకర్యవంతమైన వైద్య సేవలు అందించడం అత్యంత ముఖ్యమని ఆయన సూచించారు. అవసరమైనమందులు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండేలా చూసుకోవాలని సూచించారు.ఈ సందర్భంగా కలెక్టర్ రోగులతో మాట్లాడి, అందుతున్న వైద్య సేవల వివరాలను అడిగి తెలుసుకున్నారు. సిబ్బంది అందిస్తున్న సేవల రోగులు సంతృప్తికరంగా ఉన్నాయని తమ భావాలను వ్యక్తపరిచారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సూర్య ప్రకాష్, వైద్య సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్ అమరుల త్యాగాలు చిరస్మరణీయం



నివాళులు అర్పిసున్న కమ్మాడెంట్ జయరాజు, పోలీస్ అధికారులు

**గద్వాల టౌన్ అక్టోబర్21, ప్రభాతవార్త;** దేశ రక్షణ. శాంతి భద్రతల కోసం విధి నిర్వహణలో అమరులైన పోలీసుల త్యాగాలు చిరస్మరణీయమని కమాండెంట్ జయరాజు అన్నారు. మంగళవారం అక్టోబర్ 21 పోలీస్ అమరవీరుల సంస్కరణ దినోత్సవం పురస్కరించుకొని నూతన ఎర్రవల్లి మండల కేంద్రంలోని 10వ బెటాలియన్ లో పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవం ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి కమాండెంట్ ఎం జయరాజు ముఖ్య అతిథిగా పాల్గొని పోలీసు అమరవీరులకు ఘన నివాళి అర్పించారు, ఈ సందర్భంగా వారి సేవలను స్మరించుకున్నారు. అనంతరం కమాండెంట్ ఎం జయరాజు మాట్లాడుతూ. 1959వ సంవత్సరంలో భారత్ మరియు చైనా సరిహద్దుల్లో దేశ భద్రత కొరకు ప్రాణాలను అర్పించిన వీర పోలీసుల త్యాగాలను స్మరిస్తూ ప్రతి ఏటా అక్టోబర్ 21వ తేదీన పోలీసు సంస్మరణ దినంగా జరుపుకుంటున్నామని పోలీసుల అమరత్వం నుండి స్ఫూర్తి, ప్రేరణ, ప్రోత్సాహాన్ని పొందుతున్నామన్నారు. పోలీసు అమరవీరుల స్మారక స్థూపాన్ని నిర్మించుకుని ప్రతి సంవత్సరం అక్టోబర్ 21న స్మృతి పరేడ్ నిర్వహిస్తూ వారికి నివాళులు అర్పించడం జరుగుతుందని. రాత్రనక పగలనక నిరంతరం ప్రజా శ్రేయస్సు కోసం పోలీసులు పనిచేస్తారన్నారు. అలాగే కొన్ని సందర్భాలలో వారి ప్రాణాలను సైతం పణంగా పెట్టి ప్రజల రక్షణకు, దేశ రక్షణకు పాటు పడటం జరుగుతుందని అంతేకాక దేశవ్యాప్తంగా తీవ్రవాదం, ఉగ్రవాదం, సంఘ విద్రోహ శక్తులు తదితర అసాంఘిక శక్తులు పెట్రేగి పోయి హింసకు పాల్పడుతుంటే ఆ శక్తులను ఎదుర్కొంటూ పోలీసు సోదరులు వీర మరణం పొందుతున్నారన్నారు. పోలీస్ అమరవీరులకు జోహార్లు అర్పిస్తూ,శ్రద్ధాంజలి ఘటిస్తున్నామన్నారు.అభివృద్ధి అందరూ కోరుకుంటారు కానీ శాంతి భద్రత లేకుంటే అభివృద్ధి జరగదని సమాజంలో శాంతిభద్రతల పరిరక్షణకు అవసరమైతే ప్రాణ త్యాగం చేయడానికి కూడా పోలీసులు వెనుకాడరని అమరు లైన మన పోలీసులు గుర్తుచేస్తున్నారని ఈ సందర్భంగా అమరులైన పోలీసుల త్యాగాల కర్తవ్యాన్ని మనకు గుర్తు చేస్తున్నాయని అలాగే కమాండెంట్ తీవ్రవాద హింసలో వీరమరణం పొందిన పోలీసు కుటుంబ సభ్యులను పిలిపించి వారిని సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ.లు ఆర్.ఎస్.ఐలు ఇతర అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవానికి హాజరైన ఎమ్మెల్యే

**గద్వాల టౌన్ అక్టోబర్ 21, ప్రభాతవార్త:** గద్వాల జిల్లా కేంద్రంలోని పరేడ్ గ్రౌండ్‌లో పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవానికి ఎమ్మెల్యే కృష్ణ మోహన్ రెడ్డి ముఖ్యతిదులుగా హాజరై అమరవీరుల స్థూపానికి నివాళ్ళు అర్పించారు. అనంతరం ఎమ్మెల్యే, జిల్లా ఎస్పీ శ్రీనివాస రావు పరేడ్ గ్రౌండ్ ఆవరణలో పోలీస్ వారు ఏర్పాటుచేసిన షీ టీం, ట్రాఫిక్ రూల్స్ డ్రంక్ అండ్ డ్రై, ఐటి సైబర్ క్రైమ్, ఫింగర్ ప్రింట్స్, బాన్స్ కార్డ్స్ , తుపాకీ ఆయుధాలు స్టాల్స్ లను సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. విధి నిర్వహణలో ప్రాణాలు అర్పించిన పోలీసు అమరవీరులకు జోహార్లు అర్పించారు. కరోనా కష్ట సమయంలో ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజల ఎప్పటికప్పుడు ప్రభుత్వ సూచనలు వివరిస్తూ లాక్ డౌన్ సమయంలో రాత్రి పగలు విధులు నిర్వహించి ప్రజల ప్రాణాలకు రక్షణగా నిలిచారన్నారు. అలాగే తెలంగాణరాష్ట్ర ప్రభుత్వంలో ఫ్రెండ్లీ పోలీస్ విధానంతో స్నేహపూర్వకంగా ప్రజలకు దగ్గరవుతున్నారని అన్నారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ యార్డ్ ఛైర్మన్ కురువ హనుమంతు, జిల్లా గ్రంథాలయ మాజీ ఛైర్మన్ జంబు రామన్ గౌడు, మాజీ వ్యవసాయ మార్కెట్ యార్డ్ ఛైర్మన్ శ్రీధర్ గౌడ్, మాజీ జెడ్పిటిసి రాజశేఖర్, నాయకులు రిజ్వాన్, చంద్రశేఖర్, యుగంధర్ గౌడ్ నవీన్ రెడ్డి, నాగేంద్ర యాదవ్ కొత్త గణేష్, దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.

## చెరుకు రైతుల సమస్యల పరిష్కారానికి చలో ఆమడబాకుల



మస్తిపురంలో చెరుకు రైతుల సమావేశం

**అమరచింత అక్టోబర్ 21, ప్రభాతవార్త:** చెరుకు రైతుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఈనెల 22న కొత్తకోట మండలం ఆమడబాకుల రైతు వేదికలో ఉమ్మడి జిల్లా చెరుకు రైతుల సమావేశం నిర్వహిస్తున్నామని ఈ సమావేశానికి రైతులు భారీగా హాజరు కావాలని కృష్ణవేణి చెరుకు రైతు సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షులు, కే రాజన్న కోరారు. అమరచింత మండలంలోని సింగంపేట, మస్తిపురం, చంద్రగడ, నందిమల్ల, ఖానాపురం గ్రామాల లో చెరుకు రైతుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కృష్ణవేణి చెరుకు ఫ్యాక్టరీ యాజమాన్యం చెరుకు రైతులకు ఇచ్చిన హామీలపై చర్చించడానికి సమావేశం నిర్వహిస్తున్నామని ఆయన తెలిపారు. చెరుకు రైతులకు మద్దతు ధర తో పాటు సబ్సిడీ అమలు చేయాలని, లేబర్ కొరత తీర్చాలని ఆయన కృష్ణవేణి చెరుకు ఫ్యాక్టరీ యజమాన్యాన్ని డిమాండ్ చేశారు. అలాగే చెరుకు రైతులు చెరుకు పంటను ఫ్యాక్టరీ యాజమాన్యం కొనుగోలు చేసిన వెంటనే రైతుల ఖాతాలో డబ్బులు జమ చేయాలని ఆయన యజమాన్యాన్ని కోరారు.ఆయా గ్రామాలలో పండిస్తున్న చెరుకు రైతులు చెరుకును ఫ్యాక్టరీకి తరలించడానికి గ్రామాలలో రోడ్లు బాగా లేక ఇబ్బందులు పడుతున్నారని వెంటనే కృష్ణవేణి ఫ్యాక్టరీ యజమాన్యం రోడ్లకు మరమ్మత్తులు చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు. చెరుకు రైతుల సమస్యల పరిష్కారానికి ఈనెల 22న జరిగే సమావేశానికి భారీగా తరలి రావాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సూరి,నల్లారెడ్డి, రవి, సుధాకర్‌రెడ్డి, శ్రీకాంత్, బాల చంద్రారెడ్డి, రాజేందర్, చుక్క నల్లారెడ్డి, జి రవి, కృష్ణ, శివారెడ్డి, మోహన్, కృష్ణయ్య గౌడ్, రంగన్న, మని వర్ధన్, రాములు, ఆయా గ్రామాల చెరుకు రైతులు పాల్గొన్నారు.

## పండగల విశిష్టతను భావితరాలకు అందిద్దాం



**నారాయణపేట, అక్టోబరు21 ప్రభాతవార్త :** నారాయణపేట మండలంలోని జాజాపూర్ గ్రామంలో బజరంగ్ దళ్ ఆధ్వర్యంలో నరకాచతుర్దశి సందర్భంగా నరకాసురుని దహన కార్యక్రమం వైభవంగా నిర్వహించారు. హిందూ సంస్కృతి సంప్రదాయాలు పండుగల విశిష్టతను భావితరాలకు అందజేయాలని ఆర్ఎస్ఎస్ జిల్లా సహ కార్యవాహ ప్రభాకర్ అన్నారు. హనుమాన్ దేవాలయం నుంచి గ్రామ వీధుల గుండా భజన సంకీర్తనలతో ఊరేగింపు నిర్వహించి పాఠశాల మైదానానికి చేరుకున్నారు. ప్రభాకర్ మాట్లాడుతూ భారతీయ సంస్కృతిలో పండుగలు ప్రజల జీవితాలతో విడదీయలేని బంధం కలిగినవి ప్రతి పండుగ వెనుక సనాతన ధర్మం ఆచారం వ్యవహారం సంస్కృతి దాగి ఉన్నాయి అని అన్నారు. అలాగే ప్రతి పండుగ విశిష్టతను పిల్లలకు భావితరాలకు పరిచయం చేయడం మనందరి బాధ్యత అని తెలిపారు. పండుగల ప్రాముఖ్యతను తెలియజేయడానికి ఆర్ఎస్ఎస్ నిరంతరం కృషి చేస్తుందని పేర్కొన్నారు. విదేశీ వస్తువులను విడనాడి స్వదేశీ ఉత్పత్తులను ఉపయోగించాలని ఆయన ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బజరంగ్ దళ్ కార్యకర్తలు, గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని నరకాసురుని దహనాన్ని వీక్షించారు.

## మద్యం దుకాణాలకు గడువు పొడిగింపు

### 23 వరకు దరఖాస్తుల స్వీకరణ

**గద్వాల టౌన్ అక్టోబర్ 21, ప్రభాతవార్త:** మద్యం షాపుల కేటాయింపుకు దరఖాస్తుల స్వీకరణ తేదీని ఈనెల 23 వరకు పొడిగించినట్లు జిల్లా ఎక్సైజ్ శాఖ అధికారి విజయభాస్కర్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు.ప్రభుత్వ ఆదేశాల మేరకు మద్యం షాపుల కేటాయింపు ఈనెల 23వ తేదీన జిల్లా కలెక్టర్ సమక్షంలో జరగాల్సి ఉండగా అనివార్య కారణాలవల్ల డ్రాను 27వ తేదీకి పొడిగించినట్లు తెలిపారు. మద్యం షాప్‌ల కేటాయింపుకు దరఖాస్తు చేసుకోవాలనుకున్న ప్రోత్సాహికులు తమ దరఖా స్తులను ఈనెల 23వ తేదీ వరకు అందజేయవచ్చని, 27వ తేదీ నాడు కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ సమక్షంలో డ్రానునిర్వహించడం జరుగుతుందని తెలియజేశారు.

## పేట డిపో నుండి శ్రీశైలంకి ప్రత్యేక బస్సులు

**నారాయణ పేట, అక్టోబరు 21 ప్రభాతవార్త :** నారాయణ పేట జిల్లా ప్రజల కోసం కార్తీక మాసం సందర్భంగా ప్రత్యేక బస్సులు 21.10.2025 పేట డిపో నుండి శ్రీశైలం ప్రత్యేక బస్సులు శైవక్షేత్రం వైపు డీలక్స్ బస్సు సేవలు ప్రారంభించబడుతున్నాయి.ఈ బస్సు నారాయణపేట నుండి ఉదయం 5:10 గంటలకు బయలుదేరి శ్రీశైలానికి ఉదయం 11:45 గంటలకు చేరుతుంది. తిరుగు ప్రయాణంలో శ్రీశైలం నుండి మధ్యాహ్నం 12:15 గం.లకు బయలుదేరి పేటకు సాయంత్రం 6:45 గంటలకు చేరుతుంది. పేట నుండి యాదగిరిగుట్ట పుణ్యక్షేత్రానికి ఉదయం 8:40 గం.లకు బయలుదేరి మధ్యాహ్నం 2:15 గంటలకు యాదగిరిగుట్ట చేరుతుంది. తిరిగుప్రయాణం మధ్యాహ్నం 3:00 గం.లకు ప్రారంభమై రాత్రి 8:40 గంటలకు పేట చేరుతుంది. ఒకప్పుడు పేట నుండి హైదరాబాద్‌కు రాత్రి 9:15 గంటల వరకు మాత్రమే బస్సు ఉన్నది. ఇప్పుడు కొత్తగా మరో బస్సు ఏర్పాటు చేయబడింది ఈ బస్సు రాత్రి 10:00 గంటలకు పేట నుండి బయలుదేరును.కాబట్టి ఈ ప్రాంత ప్రజలు ఈ కొత్త సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకోవలసిందిగా డిపో మేనేజర్ లావణ్య తెలిపారు

## అసత్య ప్రచారం నమ్మొద్దు : ఎస్సై

**నారాయణ పేట టౌన్, అక్టోబరు 21 ప్రభాతవార్త :** కొన్ని సోషల్ మీడియా లో వస్తున్న అసత్య ప్రచారం నమ్మొద్దు అని నారాయణపేట టౌన్‌ఎస్సై వెంకటేశ్వర్లు ఒక ప్రకటనలో తెలిపారు. నారాయణపేట మండలం ఎక్లాస్‌పూర్ గ్రామాల మధ్య పులి సంచరిస్తోంది, ఒకరి పై దాడి చేసింది అనే తప్పుడు వార్త వైరల్ అవుతున్నాయని తెలిపారు. ఈ వార్తలో ఎటువంటి నిజం లేదని, ప్రజలు ఇటువంటి నిర్ధారించని సమాచారం నమ్మకూడదని తెలిపారు. ఇలాంటి అసత్య సమాచారాన్ని సోషల్ మీడియాలో వైరల్ చేస్తే సైబర్ చట్టాల ప్రకారం కఠిన చర్యలు తీసుకోబడతాయని హెచ్చరించారు. ఏదైనా వాస్తవ సమాచారం ఉంటే వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌కు లేదా ఫారెస్ట్ అధికారులకు తెలియజేయాలని సూచించారు.

## నేడు పలు కార్యక్రమంలో పాల్గొననున్న ఎమ్మెల్యే

**నారాయణపేట టౌన్, అక్టోబరు 21 ప్రభాతవార్త:** నారాయణ పేట పట్టణంలోని కొండరెడ్డి పల్లి చెరువులో నేడు ఎమ్మెల్యే డా.చిట్టెం పర్ణిక రెడ్డిచే ఉదయం 11.00 గంటలకు మత్స్య శాఖ ఆధ్వర్యంలో చేప పిల్లలు వదిలే కార్యక్రమంలో పాల్గొంటారు. అనంతరం 12.30 ని.లకు ఆర్డీవో కార్యాల యంలో కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, సీఎంరిలీఫ్ ఫండ్ చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేయనున్నారు. అందుకుగాను ఈ కార్యక్రమాల్లో నారాయణపేట పట్టణ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు వార్డు అధ్యక్షులు, మహిళా యూత్ బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ నాయకులు కార్యక్రమంలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎండి సలీం పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కోరారు.

## 69వ ఎస్‌జిఎఫ్ అండర్ 19 బాల బాలికల రేసింగ్ జట్ల ఎంపిక



చరణ్‌ను అభినందిస్తున్న దృశ్యం

**ధన్వాడ, అక్టోబరు 21 ప్రభాతవార్త:** మండల కేంద్రమైన ధన్వాడలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల మైదానంలో ఆదివారం 69 వ ఎస్‌జిఎఫ్ అండర్ 19 బాల బాలికల రెజ్లింగ్ జట్ల ఎంపిక కార్యక్రమం జరిగింది. ఇందులో భాగంగా జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల ధన్వాడకు చెందిన చరణ్ కుమార్ (8వ తరగతి) నెల 21 నుంచి 23 వరకు నిర్వహించే రాష్ట్ర స్థాయి పోటీలకుఉమ్మడి మహబూబ్‌నగర్ తరపున ఎంపిక అవ్వడం జరిగింది. తమ పాఠశాల విద్యార్థి రాష్ట్రస్థాయికి ఎంపికవ్వడంతో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ప్రదీప్ కుమార్, ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేస్తూ, చరణ్‌ను అభినందించి సన్మానించడం జరిగింది. రాష్ట్రస్థాయిలో అత్యుత్తమ ప్రదర్శన కనబర్చి జాతీయస్థాయికివెళ్లాలని తెలిపారు. విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించాలని, క్రీడలతో మంచి భవిష్యత్ ఉంటుందని ప్రశంసించారు.

## ఎస్పీని కలిసిన బిజెపి నాయకులు



**నారాయణపేట టౌన్, అక్టోబరు21 ప్రభాతవార్త:** నారాయణపేట జిల్లా ఎస్పీగా వచ్చిన డా. జి.వినీత్ ను మంగళవారం రాష్ట్ర బిజెపి సీనియర్ నేత, రాష్ట్ర క్రమశిక్షణా సంఘం సభ్యుడు నాగురావు నామాజి ,రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు రతంగ పాండు రెడ్డి మర్యాద పూర్వకంగా కలసి సన్మానించి దీపావళి శుభాకాంక్షలు తెలిపారు. ఈసందర్భంగా జిల్లాలోని పలు అంశాలపై ఎస్పీతో చర్చించారు. వారితో పాటు బీజేపీ జిల్లా మాజీ అధ్యక్షుడు పగడాకుల శ్రీనివాసులు, జిల్లా ప్రధాన కార్యదర్శి లక్ష్మీ శ్యామ్ సుందర్ గౌడ్, మాజీ జిల్లా ప్రధాన కార్యదర్శి రఘు రామయ్య గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవం

**శ్రీరంగాపూర్, అక్టోబరు 21 ప్రభాతవార్త :** శ్రీరంగాపూర్ మండల కేంద్రంలోని గాంధీ చౌక్ దగ్గర దేశ రక్షణ కోసం ప్రాణాలను అర్పించిన పోలీస్ అమరవీరుల దినోత్సవం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఏఎస్ఐ మన్యపు రెడ్డి మాట్లాడుతూ పోలీస్ అమరవీరుల ప్రాణత్యాగం దేశానికే గర్వం అని వారి త్యాగం ఎప్పటికీ మరువలేనిదని అమరుల త్యాగాలను స్మరించుకోవలసిన బాధ్యత అన్ని వర్గాల ప్రజలపై ఉందని పేర్కొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, యువకులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొనడం జరిగింది.

## ప్రపంచమంత నిద్రపోయినా మేల్కొని వుండే ఒకే ఒక్క వ్యక్తి పోలీస్ : వనపర్తి ఎస్పీ రావుల గిరిధర్

(మొదటి పేజీ తరువాయి)


అమరులైన పోలీసు కుటుంబాలను పరామర్శిస్తున్న ఎస్పీ

శాంతి స్థాపన కోసం అసాంఘిక శక్తుల తో జరిపిన పోరులో అసువులు బాసిన పోలీసు అమరవీరుల త్యాగాలు చిరస్మర నీయమని, అమరవీరులు అందించిన స్ఫూర్తితో ప్రజల భద్రత, రక్షణ చర్యల్లో భాగంగా శాంతి భద్రతల పరిరక్షణ కోసం ముందుకు సాగుతున్నామన్నారు. అమ రుల త్యాగాలను స్మరించుకోవాల్సిన బాధ్యత అన్ని వర్గాల ప్రజలపై ఉందని తెలిపారు. 1959 అక్టోబర్ 21వ తేదీన సిఆర్‌పిఎఫ్ ఎస్పై, కరమ్ సింగ్ నాయకత్వంలోని భారత జవాన్లు ఈశాన్య లడక్ ప్రాంతంలో విధులు నిర్వహిస్తున్న సమయంలో చైనా సైనిక దళాలు జరిపిన ఆకస్మిక దాడిలో 10 మంది భారత జవాన్లు వీరమరణం పొందారని, వీరి ప్రాణ త్యాగాలకు ప్రతీకగా ప్రతీ సంవత్సరం అక్టోబర్ 21వ తేదీని పోలీస్ ఫ్లాగ్‌డే గా జరుపుకుంటున్నట్లు తెలిపారు. అక్టోబర్ 21 నుండి అక్టోబర్ 31 వరకు సంస్మరణ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుంది. జిల్లాలో ఉన్న అన్ని పోలీసు స్టేషన్లలో పోలీసు అమరవీరుల సంస్మరణ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుంది. ఇందులో భాగంగా ఆన్లైన్‌లో ఓపెన్ హౌస్ కార్యక్రమాలు నిర్వహించి పోలీసు విధులు, సాంకేతిక వినియోగం, ప్రజారక్షణలో పోలీసుల సేవలు, ఫ్రెండ్లీ పోలీస్ వ్యవస్థ మొదలైన విషయాలను స్కూల్ పిల్లలకు తెలియజేయడం జరుగుతుంది. విద్యార్థులకు ఆన్లైన్ నందు వ్యాసరచన పోటీలు, షార్ట్ ఫిలిమ్స్, ఫోటోగ్రఫీ, రక్తదాన శిబిరాలు, సైకిల్ ర్యాలి వంటి కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. అసాంఘిక శక్తులతో పోరాడుతూ కార్యనిర్వహణలో అమరులైన పోలీసు సిబ్బందికి పేరు పేరునా నివాళులర్పిస్తూ వారి కుటుంబాలకు ఎల్లప్పుడూ అండగా నిలుస్తూ మనకు, మన సమాజానికి శాంతిని స్థిరత్వాన్ని అభివృద్ధిని అందించిన మన సోదరులను మరో గుర్తు చేసు కుంటూ వారికీ జోహారులు అర్పించారు. అనంతరం అమర పోలీసు కుటుంబ సభ్యులతో జిల్లా పోలీసు కార్యాలయంలో వారి సమస్యలు, సంక్షేమం గురించి ఎస్పీ ప్రత్యేకంగా చర్చించి వారికి అండగా ఉంటామని, వారి సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వన పర్తి జిల్లా సాయుధ దళ అదనపు ఎస్పీ, వీరారెడ్డి, వనపర్తి డిఎస్పీ, వెంకటేశ్వరరావు, డిసిఆర్బి డిఎస్పీ, ఉమామహేశ్వరరావు, జిల్లా పోలీసు కార్యాలయం ఏఓ, సునందన, వనపర్తి సీఐ, కృష్ణయ్య,, కొత్తకోట సీఐ, రాంబాబు, ఆత్మకూర్ సీఐ, శివకుమార్, స్పెషల్ బ్రాంచ్ సీఐ, నరేష్, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు, అప్పలనాయుడు, శ్రీనివాస్, పోలీసు అమరవీరుల కుటుంబ సభ్యులు, జిల్లాలోని ఎస్పైలు, పోలీసు సిబ్బంది, జిల్లా పోలీసు కార్యాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## "తెలంగాణ రైజింగ్ 2047" సిటిజన్ సర్వేలో అందరూ పాల్గొనాలి : కలెక్టర్

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, అక్టోబర్ 21 ప్రభాతవార్త:** తెలంగాణా రాష్ట్ర భవిష్యత్ రూపకల్పనకై ఉద్దేశించిన "తెలంగాణ రైజింగ్ 2047" సిటిజన్ సర్వేకు ప్రజల నుండి విశేష స్పందన లభి స్తుందని జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ పిలుపునిచ్చారు. ఇప్పటివరకు ఈ సిటిజన్ సర్వేలో కేవలం తెలంగాణ నుండే వివిధ ప్రాంతాల పౌరులు పాల్గొని తమ విలువైన సమాచారాన్ని అంద చేశారు. భారత దేశ స్వాతంత్ర్యానికి వంద సంవత్సరాలు పూర్తవుతున్న సందర్భంగా 2047 నాటికి తెలంగాణ రాష్ట్రం ఎలా ఉండాలో ప్రజల నుండి తగు సలహాలు, సూచనలు చేపట్టడానికి రాష్ట్ర ప్రభుత్వం "తెలంగాణ రైజింగ్ 2047" సిటిజన్ సర్వేను చేపట్టింది. రాష్ట్ర ప్రభుత్వం గత వారం ప్రారంభించిన ఈ సర్వే ఈనెల 25 వతేదీతో ముగుస్తుంది. ఈ సర్వే రాష్ట్రంలోని ప్రతీ ఒక్కరికీ అందుబాటులో ఉన్న తెలంగాణ రైజింగ్ అనే వెబ్సైట్‌ను సందర్శించి ప్రతీ ఒక్కరు తమ అమూల్యమైన సలహాలు, సూచనలను అందించాల్సింగా మంగళవారం జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ ఒక ప్రకటనలో తెలిపారు.

## టిజిహెచ్‌ఎంఎ జిల్లా శాఖ గౌరవ అధ్యక్షుడిగా బాలు యాదవ్

**మహబూబ్‌నగర్, అక్టోబరు 21 ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర జిహెచ్‌ఎం అసోసియేషన్ (టిఎస్ జిహెచ్‌ఎంఎ)మహబూబ్‌నగర్ జిల్లా శాఖ గౌరవ అధ్యక్షుడిగా తాటికొండ జడ్పీహెచ్‌ఎస్ జిహెచ్‌ఎం బాలు యాదవ్ బైకానీ, జోగులాంబ జోనల్ కార్యదర్శిగా జెడ్‌పిహెచ్‌ఎస్ జిహెచ్‌ఎం పి.కృష్ణయ్య ధర్మ ఎంపికయ్యారు. ఇటీవల పదవీ విరమణ పొందిన పూర్వ అధ్యక్షుడు రాజేశ్వర రెడ్డి, పూర్వ జోగులాంబకార్యదర్శి కురుమూర్తి స్థానంలో వీరిని ఎన్నుకున్నారు. జిల్లా అసోసియేట్ అధ్యక్షుడిగా రాజాపూర్ జడ్పీహెచ్‌ఎస్ జిహెచ్‌ఎం సయ్యద్ ఇబ్రహీం ఎన్నుకొన్నారు. ఇదే విషయాన్ని జిల్లా అధ్యక్షుడు అనంతప్ప, ప్రధాన కార్యదర్శి జగదీష్ కుమార్, కోశాధికారి అబ్దుల్ హక్ తెలిపారు.

## పంజాబ్‌కు పియు క్రీడాకారులు

**మహబూబ్‌నగర్, అక్టోబరు 21 ప్రభాతవార్త:** పాలమూరు యూనివర్సిటీ క్రీడా విభాగం సౌత్ జోన్, ఆల్ ఇండియా ఇంటర్ యూనివర్సిటీ టోర్నమెంట్లో పాల్గొనేందుకు ఆర్చరీ పురుషుల టీం గురుకాసి యూనివర్సిటీ పంజాబ్ జరిగే ఆల్ ఇండియా ఇంటర్ యూనివర్సిటీ టోర్నమెంట్లో పాల్గొనేందుకు పంజాబ్ కు పాలమూరు యూనివర్సిటీ టీం బయలుదేరింది. ఈ టోర్నమెంటు అక్టోబర్ 24,2025 నుండి నవంబర్ఒకటో తారీకు 2025 వరకుజరిగే పోటీలలో పాల్గొన నున్నారు. ఈ కార్యక్రమంలో పాలమూరు యూనివర్సిటీ ఉపకులపతి ప్రొఫెసర్ జిఎన్ శ్రీనివాస్ క్రీడాకారులకు క్రీడాదుస్తులు అందించి పాలమూరు యూనివర్సిటీ పేరు ప్రఖ్యాతలను దేశవ్యాప్తంగా వినిపించేలా పథకాలు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో యూనివర్సిటీ రిజిస్టర్ ప్రొఫెసర్ రమేష్ బాబు, డా. కిషోర్, ఫిజికల్ డైరెక్టర్ డా. వై.శ్రీనివాసులు, క్రీడాకారులు ఎన్.విష్ణువర్ధన్, ఆర్.రవికుమార్, కె.జగదీష్, బి. ఓం ప్రకాష్, కె.ఆనందులు పాల్గొన్నారు.

## బాధితుడికి ఎల్‌ఓసి అందజేత

**మహబూబ్‌నగర్, అక్టోబరు 21 ప్రభాతవార్త:** మహబూబ్‌నగర్ నియోజకవర్గం హన్వాడ మండలం మాదారం గ్రామానికి చెందిన ఆశిరెడ్డిపల్లి ప్రతాప్ రెడ్డి అనారోగ్యంతో బాధపడుతూ గత కొన్ని రోజులుగా హైదరాబాద్‌లోని నిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. ఆశిరెడ్డిపల్లి ప్రతాప్ రెడ్డి కి మెరుగైన వైద్యం అందించేందుకు 4 లక్షల రూపాయల విలువైన ఎల్‌ఓసి లెటర్ ను మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి హైదరాబాద్ లోని సచివాలయంలో బాధితుడి కుటుంబ సభ్యులకు అందజేశారు.

## పోలీస్ అమరవీరుల త్యాగాలను మరువలేనివి : ఎస్పై

**లింగాల, అక్టోబరు 21 ప్రభాతవార్త:** పోలీసు అమరవీరుల త్యాగాలు మరువలేనివి అని ఎస్పై వెంకటేశ్వర్లు గౌడ్ అన్నారు. మండల కేంద్రంలోని మంగళవారం పోలీస్ స్టేషన్‌లోని పోలీస్ అమరవీరుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఎస్పై వెంకటేశ్వర్లు గౌడ్ మాట్లాడుతూ 1959 భారత్ చైనా సరిహద్దులో విధి నిర్వహణలో అమరులైన భారత్ పోలీసులను స్మరించుకుంటూ దానికి గుర్తుగా ప్రతి ఏడాది అక్టోబర్ 21 న పోలీస్ అమరవీరుల దినోత్సవం నిర్వహించుకుంటామని తెలిపారు. అమరులైన పోలీస్ సేవల్ని ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

**సైబర్ నేరాలపై అవగాహన పెంచుకోవాలి:** ప్రతి ఒక్కరూ సైబర్ నేరాలపై అవగాహన పెంచుకో వాలని ఎస్పై వెంకటేశ్వర్లు గౌడ్ అన్నారు. మంగళవారం మండల పరిధిలోని శాయిన్ పేట గ్రామస్తులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా ఎస్పై వెంకటేశ్వర్లు గౌడ్ మాట్లాడుతూ సైబర్ నేరాలు బాగా పెరిగాయని, ఆన్లైన్ మోసాలు ఎక్కువగా జరుగుతున్నాయ న్నారు. వాట్సాప్ లో వచ్చే లింకులు ఓపెన్ చేయవద్దని తెలిపారు. మారుతున్న టెక్నాలజీతో మోసగాళ్ళు చెలరేగి పోతున్నారన్నారు. అప్రమత్తంగా ఉంటేనే నష్టం జరగదన్నారు. సైబర్ నేరగాళ్ళపై నష్టపోతే వెంటనే 1030 ఫిర్యాదు చేయాలన్నారు. అపరిచితుల వ్యక్తుల మాటలు నమ్మి మోసపోవద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

## పంట నమోదులో పాత విధానాన్నే కొనసాగించాలి

**ఊట్కూర్, అక్టోబరు 21 ప్రభాతవార్త :** ఊట్కూర్ మండలంలోని రైతులు పంట నమోదులో పాత పద్ధతినే కొనసాగించాలని ప్రభుత్వాన్ని కోరుతున్నారు. ఇటీవల ప్రభుత్వం రైతులు స్వయంగా తమ మొబైల్ ఫోన్లలో పీఎం కిసాన్ కపాస్ యాప్ ద్వారా పత్తి పంట వివరాలు నమోదు చేయా లని ఆదేశాలు జారీ చేయడంతో రైతుల్లో ఆందోళన వ్యక్తమవుతోంది. రైతులు మాట్లాడుతూ, మనలో చాలామందికి స్మార్ట్‌ఫోన్‌లు లేవు. కొందరికైతే ఇంటర్నెట్ సదుపాయం కూడా అందు బాటులో లేదు. ఇలాంటి పరిస్థితుల్లో యాప్ ద్వారా పంట నమోదు చేయడం చాలా కష్టసాధ్యం అవుతోంది" అని తెలిపారు. ఇంతకుముందు పద్ధతి ప్రకారం గ్రామ స్థాయి వ్యవసాయ సిబ్బంది ద్వారా పంట వివరాలు నమోదు చేయడం సులభంగా జరిగేదని, అందరూ అందులో భాగ స్వామ్యం అవ్వగలిగారని వారు గుర్తుచేశారు. కొత్త విధానం వల్ల వృద్ధ రైతులు, అక్షరాస్యత లేని రైతులు ఇబ్బందులు పడే అవకాశం ఉందని అభిప్రాయపడ్డారు. ఈ నేపథ్యంలో పాత పద్ధతినే కొనసాగిస్తూ రైతులకు సౌలభ్యం కల్పించాలని ప్రభుత్వం తక్షణమే చర్యలు తీసుకోవాలని మంగళవారం చేసిన ప్రకటనలో రైతులు డిమాండ్ చేశారు.

## గ్రంథాలయాలు విజ్ఞాన నిలయాలు : ఎస్ఐ బి.నాగన్న

**దేవరకద్ర, అక్టోబరు 21 ప్రభాతవార్త:** దేవరకద్ర మండలం వెంకటాయపల్లి లో గ్రామస్తులందరూ స్వచ్ఛందంగా నిధులు సమకూర్చుకొని గ్రంథాలయాన్ని ఏర్పాటు చేసుకున్నారు. గ్రామస్తుల ఆహ్వా నం మేరకు మంగళవారం దేవరకద్ర ఎస్పై బి.నాగన్న గ్రంథాలయం ను సందర్శించారు. ఈ సందర్భంగా ఎస్పై మాట్లాడుతూ గ్రంథాలయాలు విజ్ఞానానికి నిలయాల వంటివి అని అన్నారు. ప్రస్తుత సమాజంలో మొబైల్‌ను అధికంగా వాడుతూ సమయాన్ని వృథా చేస్తున్నారు. మొబైల్ వాడకాన్ని తగ్గించి పుస్తకాలు చదివే అలవాటును ఏర్పాటు చేసుకోవాలని అన్నారు. అదే విధంగా వెంకటాయపల్లి లో గ్రంథాలయం ఏర్పాటు చేసుకున్న మాదిరిగానే ప్రతి ఊరిలో గ్రంథాలయాన్ని ఏర్పాటు చేసుకోవాలని యువతకు పిలుపునిచ్చారు.

# ఇండ్ల గ్రౌండింగ్ పూర్తి చేయాలి

■ ఈ కేవైసీ కంప్లీట్ చేయాలి ■ మహబూబ్‌నగర్ కలెక్టర్ విజయేంద్ర బోయి ఆదేశం

**మహబూబ్‌నగర్ బ్యూరో, అక్టోబరు 21 ప్రభాతవార్త:** ఇందిరమ్మ ఇండ్లు గ్రౌండింగ్, నిర్మాణం త్వరగా పూర్తి చేసేలా చర్యలు తీసు కోవాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి ఆదేశించారు. మంగళ వారం కలెక్టర్ కార్యాలయంలోని మినీ కాన్ఫరెన్స్ హాలు నుండి ఎంపీడీవోలు, ఎంపీఓలు, ఏపీవోలతో ఏర్పాటు చేసిన వెబ్ఎక్స్ సమావేశం ద్వారా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్లను మండలాల వారిగా ఎన్ని మార్క్ అవుట్ చేశారు. ఎన్ని చేయ వలసి ఉంది, ఎన్ని గ్రౌండింగ్ లెవెల్ లో ఉన్నాయో ఎంపీడీ వోలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఎవరైనా ఇల్లు మార్కౌట్ చేసుకోకుంటే వారు ఒకవేళ కట్టుకోవడానికి సిద్ధంగా లేకుంటే వారి నుంచి డిక్లరేషన్ తీసుకొని వారి అప్లికేషన్ క్యాన్సిల్ చేసి మరొకరికి మంజూరు చేయాలని కలెక్టర్ అన్నారు. ఇందిరమ్మ ఇల్లు కట్టుకుంటున్న పేదవారికి స్వయం సహాయక సంఘాల ద్వారా ద్వారా రుణ సహాయం అందచేయాలని, అన్నారు ఇంది రమ్మ ఇంటి నిర్మాణ లోకేషన్‌ను జియో టాగింగ్ ద్వారా కరెక్ట్ గా అప్లోడ్ చేయాలని ఎంపిడీవోలకు జిల్లా కలెక్టర్ సూచించారు. ఉపాధి హామీ పనుల పై వచ్చిన మార్గదర్శకాలు పాటించాలని, ఈ కేవైసీ త్వరితగతిన కంప్లీట్ చేయాలని, ఉపాధి హామీ ద్వారా చేయవలసిన పనులపై గ్రామ సభఏర్పాటు చేసుకోవాలని, తద్వా రా చేయవలసిన పనులను గుర్తించాలని కలెక్టర్ అన్నారు. నర్స రీలో పెంచుతున్న మొక్కలు, ప్లాంటింగ్ టార్గెట్లను గ్రామాల వారిగా స్ప్రెడ్ షీట్ లో అప్లోడ్ చేయాలని అన్నారు. జలశక్తి జలాభియాన్ డాటాను వెబ్‌సైట్లో అప్లోడ్ చేయాలని, తెలంగాణ రైజింగ్ 2047 సిటిజన్ సర్వేను అధికారులు సిబ్బంది అందరూ వారి అభిప్రాయాలను సూచించిన విధంగా సర్వే లో పాల్గొని తెలపాలని సూచించారు. సోషల్ ఆడిట్‌కి సంబంధించి అన్ని రికవ రీసు, పెనాల్టీస్ పై ఫోకస్ చేసి వాటిని త్వరితగతిన పూర్తి చేసేలా చూడాలని, గ్రామపంచాయతీ, అంగన్‌వాడి భవనాలు మంజూరు చేసిన వాటిని నిర్మాణం త్వరగా పూర్తి చేసేలా చర్యలు తీసుకో వాలని కలెక్టర్ ఆదేశించారు.

మహిళా స్వయం సహాయక సంఘా లు బ్యాంకు లింకేజీలు, స్త్రీ నిధి రుణాలు లక్ష్యం పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ పంచాయతీ పోర్టల్, ఐఎఫ్‌ఎంఐఎస్ పోర్టల్ లో కంప్యూటర్ ఆపరేటర్లు, స్వీపర్లు వారి వారి సంబంధిత డేటాను అప్లోడ్ చేయాలని. గ్రామాల్లో శానిటేషన్ పై శ్రద్ధ ఉంచాలని. ట్రేడ్ లైసెన్స్‌లు అప్లికేషన్లుఎన్ని వచ్చాయో ఎంపిడిఓ లను అడిగి తెలుసుకున్నారు. మహబూబ్‌నగర్ జిల్లా ఆరెంజ్ అలర్ట్ ఉందని దీన్ని గమనించాలని ఎంపిడీవోలకు జిల్లా కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, డిఆర్‌డిఓ నరసింహులు, జిల్లా పరిషత్ సీఈవో వెంకట రెడ్డి, హౌసింగ్ పీడీ వైద్యం భాస్కర్, డిపిఓ పార్థసారథి, మత్స్య శాఖ ఏడిరాధ రోహిణి, డిఆర్‌డిఓ అదనపు పిడిశారద, ముషాయిరా, సంబంధిత అధికారులు, వెబెక్స్ ద్వారా ఎంపీడీ వోలు, ఎంపీఓలు, ఏపీవోలు తదితరులు పాల్గొన్నారు.

## అమరచింత కేంద్రంలో ఎస్‌బిఐ బ్రాంచ్ ఏర్పాటు చేయండి


రీజియన్ మేనేజర్ కు అమరచింత దెవలప్మెంట్ ఫోరమ్ విజ్ఞప్తి

**అమరచింత అక్టోబర్21, ప్రభాతవార్త:** అమరచింత మునిసిపాలిటీ కేంద్రంలో ఎస్‌బిఐ బ్రాంచ్ ఏర్పాటు చేయాలని అమరచింత దెవలప్మెంట్ ఫోరం నాయకులు మంగళవారం మహబూబ్‌నగర్ లో ఎస్ బి ఐ రీజియన్ మేనేజర్ ప్రశాంత్ కుమార్‌ను కలిశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వనపర్తి జిల్లాలోనే చివరి మండలం, మునిసిపాలిటీ కేంద్రం అయిన అమరచింత లో దాదా పు 13000 ఓటర్లు, 20000 పైగా జనాభా కలిగి ఉందని ,అమరచింత మండల కేంద్రం, అటు సీసీ కుంట, ఇటు నర్వ మండలాలకు సంబంధించి ఒక 18 20 గ్రామాలకు ప్రధాన మండల కేంద్రంగా ఉన్న అమరచింతలో భారతీయ రిజర్వు బ్యాంకు బ్యాంక్ ఏర్పాటు ఎంతో అవసరం అని ఆయన దృష్టికి తీసుకెళ్లారు. అమరచింత లో ఉన్న ఒకే ఒక యూనియన్ బ్యాంక్ లోదాదాపు 60000 పైగా ఖాతాదారులు ఉన్నారని నిత్యం బ్యాం కుకు వందలాదిమంది ఖాతాదారులు రావడం వల్ల బ్యాంకులో సిబ్బంది తక్కువగా ఉండటం వల్లఎన్నో ఇబ్బందులు ఖాతాదా రులు ఎదుర్కొంటున్నారని అన్నారు. నర్వ మండలంలోని చాలా మంది ఖాతాదారులు అమరచింత యూనియన్ బ్యాంకు లోని వారి ఖాతాలు ఉన్నాయన్నారు. మునిసిపాలిటీ కేంద్రానికి మరో బ్యాంకు వస్తే తప్ప ఈ బాధలు తీరవని రీజియన్ మేనేజర్ దృష్టికి తెచ్చారు. బ్యాంకు అవసర పరిస్థితులను పరిశీలన చేసి అమరచ్నిత లో భారతీయ రిజర్వ్ బ్యాంకు బ్రాంచ్ ను ఏర్పాటు చేసేవిదంగా కృషి చేయాలనీ కోరగా రిజియాన్ మేనేజర్ ప్రశాంత్ కుమార్ మాట్లాడుతూ గతంలో అమరచింత లొ బ్యాంకు ఏర్పా టుకు సర్వే నిర్వహించడం జరిగిందన్నారు. అప్పటి సర్వే లొ అమరచింత, ఆత్మకూరు కేవలం 3కిలోమీటర్ల దూరంలో ఉన్నా యని, ఇంకా గ్రామ పంచాయతీ గానే ఉందని అవసరాలకు ఆత్మకూరు మీదనేఆధారపడుతుందని కొంత తప్పుడు సమాచారం మూలంగా గత ఆర్థిక సంవత్సరం బ్యాంకు ఏర్పాటు చేయలేదని తెలిపారు. రానున్న నెల లేదా రెండు నెలలోనే అమరచింత దెవలప్మెంట్ ఫోరమ్ఇచ్చినా జియలాజికల్, ట్రాన్సక్షన్ మెథడ్, నివేదిక ద్వారా క్షేత్ర స్థాయిలో సర్వే నిర్వహిస్తామని సానుకూ లంగాస్పందించారు. ఈ కార్యక్రమంలో ఫోరమ్ ప్రతిని ధులు రఘు, సత్యేందర్, రవి కుమార్, ఫిరోజ్, బాలకృష్ణ పాల్గొన్నారు.

## డిప్యూటీ సీఎం చేతుల మీదుగా 45 కోట్ల నిధుల ప్రొసీడింగ్ పత్రాలు అందుకున్న మాజీ ఎమ్మెల్యే



**అలంపూర్ అక్టోబర్ 21, ప్రభాతవార్త :** జోగులాంబ గద్వాల జిల్లా అలంపూరు నియోజకవర్గంలోని మూడు మున్సిపాలిటీలకు 45 కోట్ల నిధులు మంజూరు, అయినా జి ఓ. ప్రొసీడింగ్స్ పత్రాలను రాష్ట్ర ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క్ చేతులమీదుగా అలం పూర్ మాజీ ఎమ్‌ఎల్‌ఏ, ఏఐసిసి. కార్యదర్శి సంపతకుమార్ కు అందజేశారు. అయిజ, వడ్డేపల్లి, అలంపూరు మున్సి పాలిటీలకు.. గాను ఒక్కొక్క మున్సిపాలిటీకి 15కోట్ల నిధులు.. అభివృద్ధి పనుల కు. ఈ నిదులు మంజూరు చేసినట్లు సంపతకుమార్ తెలిపారు .హైదరాబాద్‌లోని మహాత్మా జ్యోతిబా పూలే ప్రజా భవన్ కార్యా లయంలో ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క చేతుల మీదుగా ప్రొసీడింగ్ పత్రాలను అందుకున్నమన్నారు. అలంపూర్ మున్సిపాలిటీకి కేటాయించిన 15కోట్ల అభివృద్ధినిధుల ప్రొసీడింగ్ పత్రాలను అలంపూరు ఇస్మాయిల్ కు మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్ అందజేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర టెలికం అడ్వైజరీ కమిటీ మెంబర్ ఇస్మాయిల్, మహేష్ గౌడ్ ఉన్నారు.

## ముఖ్యమంత్రిని కలిసిన నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యే కూచుకుళ్ళ రాజేష్‌రెడ్డి

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, అక్టోబర్ 21 ప్రభాతవార్త:** దీపావళి పండుగ పర్వదినాన్ని పురస్కరించుకొని హైద్రాబాద్ జూబ్లిహిల్స్ లోముఖ్యమంత్రి నివాసంలో ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి ని నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యే డా. కూచుకుళ్ళ రాజేష్ రెడ్డి, దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డిలు మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి నాగర్‌కర్నూల్ నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధి పనుల గురించి ఆరా తీస్తూ, ఎమ్మెల్యేను ప్రత్యేకంగా అభినందించారు. ఎమ్మెల్యే పెండింగ్‌లో ఉన్న కొన్ని పనులకు సంబంధించిన ఫైల్స్ వివరాలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్ల డంతో అందుకు ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించారు.



## వరి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించనున్న మంత్రి

**ఊట్కూర్, అక్టోబరు 21 ప్రభాతవార్త :** ఊట్కూర్ మండలంలో వడ్ల కొనుగోలు కేంద్రం నేడు ప్రారంభం కానుంది. తెలంగాణ రాష్ట్ర పశుసంవర్ధక, డైరీ డెవలప్మెంట్, మత్స్య, యువజన, క్రీడల శాఖ మంత్రి డా. వాకిటి శ్రీహరి ఈరోజు మధ్యాహ్నం 2:00 గంటలకు ఊట్కూర్ కోఆపరేటివ్ సొసైటీ ప్రాంగణంలో వరి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించనున్నారు. తదుపరి మంత్రి శ్రీరామ్‌నగర్‌లోని రైతు వేదిక వద్ద కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాల కింద 208 చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేయనున్నారు. ఈ సందర్భంగా ఊట్కూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు విగ్నేశ్వర్ రెడ్డి ఒక ప్రకటనలో మాట్లాడుతూ,"మండలంలోని కాంగ్రెస్ నాయకులు, కార్య కర్తలు, రైతులు, లబ్ధిదారులు అధిక సంఖ్యలో హాజరై కార్యక్ర మాన్ని విజయవంతం చేయాలి" అని విజ్ఞప్తి చేశారు.

## సదర్ ఉత్సవాలు పల్లెల్లో విస్తరించడం అభినందనీయం

**దేవరకద్ర, అక్టోబరు 21 ప్రభాతవార్త:** ఒకనాడు జంట నగరాలకే పరిమితమైన సదర్ ఉత్సవాలు నేడు పల్లెలకు విస్తరించడం అభినందనీయమని జిల్లా ప్రధాన కార్యదర్శి వై. కిషన్ రావు అన్నారు. సోమవారం రాత్రి కౌకుంట్ల మండల కేంద్రంలో రాపతి యాదవ సోదరుల ఆధ్వర్యంలో నిర్వహించిన సదర్ ఉత్సవాల్లో ముఖ్యఅతిథిగా దేవరకద్ర ఎస్పై నాగన్న, ప్రధాన కార్యదర్శి కిషన్ రావు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మారుమూల గ్రామాలలో సదర్ ఉత్సవాలను నిర్వహించడం వల్ల యువతలో ఐక్యమత్యం పెంపొందుతుంద న్నారు. యువకులు శాంతియుతంగా ఉత్సవాలను నిర్వహించు కోవాలని ఎస్ఐ నాగన్న సూచించారు. సంఘంలో ఆర్థికంగా, రాజకీయంగా వెనుకబడిన వారికి చేయూతనిచ్చి ఆదుకోవాలని ఈ సందర్భంగా ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో యువజన అధ్యక్షులు నరేష్, ఓబీసీ అధ్యక్షులు ఆంజనేయులు, రాజేశ్వర్ రెడ్డి, జనరల్ సెక్రెటరీ బాలు, యాదవ సంఘం సభ్యులు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

## గవర్నమెంట్ సర్వేయర్‌గా ఎన్నికైన రమేష్‌ను అభినందించిన మంత్రి వాకిటి శ్రీహరి

**ఊట్కూర్, అక్టోబరు 21 ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర పశు సంవర్ధక, డైరీ డెవలప్‌మెంట్, మత్స్య, యువజన క్రీడల శాఖ మంత్రి డా. వాకిటి శ్రీహరిని మంగళవారం ఊట్కూర్ మండల ంలోని కొల్లూరు గ్రామానికి చెందిన కురువ రమేష్ మర్యాద పూర్వకంగా కలిశారు. ఇటీవల గవర్నమెంట్ సర్వేయర్‌గా ఎన్నికైన రమేష్‌కు మంత్రి శ్రీహరి అభినందనలు తెలియజేసి సన్మానించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రతి ప్రభుత్వ ఉద్యోగి ప్రజల సేవలో నిబద్ధతతో పనిచేయాలని సూచించారు. గ్రామీణాభివృద్ధి, ప్రజల సంక్షేమం పట్ల అంకిత భావంతో కృషి చేస్తేనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమవుతుందని పేర్కొ న్నారు. యువతకు ప్రభుత్వం అందిస్తున్న అవకాశాలను సద్విని యోగం చేసుకోవాలని మంత్రి సూచించారు. ఈ కార్యక్రమంలో ఊట్కూర్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు డి.యాగ్నేశ్వర్ రెడ్డి, మక్తల్ నియోజకవర్గ మాదాసి కురువ సంఘం అధ్యక్షులు అంజప్ప, కొల్లూరు గ్రామానికి చెందిన రవికుమార్ పాల్గొన్నారు.

# మినరల్స్ కంపెనీ ఇచ్చిన హామీ ఏమైంది?

**నవాబుపేట, అక్టోబరు21 ప్రభాతవార్త:** మండల పరిధిలోని కాకర్జాల గ్రామంలో గత ఏడాది ఏర్పాటు చేయబడ్డ మనోహర్ మినరల్స్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ, తమ సంస్థ ఏర్పాటుకు గ్రామంలో అనుమతి ఇస్తే, గ్రామ అభివృద్ధి కోసం ఇస్తానని చెప్పిన రూ.25 లక్షల ఆర్థిక సహాయం కోసం గ్రామ ప్రజలు పలు రకాలుగా ఊహించుకుంటున్నారు. కాలుష్య కారక సంస్థ మన గ్రామంలో వద్దు అని అప్పట్లో గ్రామస్తులు వ్యతిరేకించినా, అప్పటి గ్రామ పెద్దలు ముందుకొచ్చి, సంస్థ ఏర్పాటుకు సహ కరిస్తే, గ్రామం అభివృద్ధికి ఆర్థిక సహాయం లభిస్తుందని, ఉద్యోగ అవకాశాలు కల్పిస్తారని ఎన్నో ఆశలు రేపారు. నేటి వరకూ ఆ కంపెనీ నుండి ఒక్క రూపాయి సహాయం కూడా గ్రామ పంచా యతీకి రాలేదని గ్రామస్తులు వాపోతున్నారు. మరి ఆ కంపెనీ యాజమాన్యం నిజంగానే ఆ డబ్బు ఇవ్వలేదా లేక కాకర్జాల గ్రామం అంటే అంతా మేమే అని వ్యవహరించిన అప్పటి గ్రామ పెద్దల జేబుల్లోకి చేరిందా అన్న సందేహాలు గ్రామ ప్రజలు వ్యక్తం చేస్తున్నారు. అధికారులు స్పందించి కంపెనీ ఇచ్చిన హామీ ప్రకారం గ్రామ అభివృద్ధికి చెందిన 25 లక్షల రూపాయలు ఎవరి జేబుల్లోకి వెళ్లాయని ఆరాతీసి గ్రామ ప్రజల అపోహలను తొల గించాలని గ్రామస్తులు వేడుకుంటున్నారు. స్థానిక సంస్థల ఎన్ని కలు వాయిదా పడ్డాయి కాబట్టి, ఇప్పట్లో గ్రామ అభివృద్ధికి ప్రభుత్వ ఆర్థిక సహాయంఅందటం కష్టం. గతంలో చేసిన వాగ్దానం ప్రకారం కంపెనీ యాజమాన్యం ఇస్తానన్న 25 లక్షలు చెల్లిస్తే మన గ్రామ అభివృద్ధికి ఏ ఒక్క వ్యక్తి ఇవ్వాల్సిన అవసరం లేదు అని గ్రామ యువత అభిప్రాయ పడుతున్నారు. తమ సామాజిక బాధ్యత లో భాగంగా కంపెనీలు ప్రతి గ్రామానికి ఎంతో కొంత చెల్లిస్తారు. అది ఏ ఒక్క వ్యక్తి సొత్తు కాదనికంపెనీల నుండి లక్షలు వసూలు చేసి, చారానా ఖర్చుచేసి, బారానా జేబులో వేసుకు న్నారా అన్న సందేహం గ్రామస్తులు వ్యక్త పరుస్తున్నారు.

## మేమున్నాం..

(మొదటి పేజీ తరువాయి)

అక్కడ రెండు నిమిషాలు మౌనం పాటించి అమరవీరులను స్మరిం చారు. అనంతరం అమరవీరులు అమర రహే",జై జవాన్ - జై పోలీస్" వంటి నినాదాలతో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్ర మంలో జిల్లా అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్, అదనపు ఎస్పీ ఎన్.బి. రత్నం, ఎఆర్ అదనపు ఎస్పీ సురేష్ కుమార్, జైల్ సూపరింటెండెంట్ వెంకటేశం, మున్సిపల్ కమిషనర్ ప్రవీణ్ కుమార్ రెడ్డి, డీఎస్పీలు వెంకటేశ్వర్లు, రమణా రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ అనిత, ఎ.ఓ.రుక్మిణిభాయి, జిల్లా నలుమూలల నుండి విచ్చేసినఇన్‌స్పెక్టర్లు, రిజర్వ్ ఇన్‌స్పెక్టర్లు, సబ్ ఇన్‌స్పెక్టర్లు, రిజర్వ్ సబ్ ఇన్‌స్పెక్టర్లు సీనియర్ సిటి జన్ ఫోరమ్ సభ్యులు, వివిధవిద్యాసంస్థల విద్యార్థులు, ఇతర పోలీస్‌సిబ్బంది పాల్గొన్నారు.

## పోలీసుల సేవలు మరువలేనివి

(మొదటి పేజీ తరువాయి)

వివిధ హోదాల్లో పనిచేసిన పోలీస్ అధికారులు తీవ్రవాదుల, అసాంఘిక శక్తులతో పోరాడే క్రమంలో ప్రాణాలు కోల్పోయా రన్నా రు. వీరందరికీ జోగులాంబ గద్వాల జిల్లాపోలీస్ యంత్రాంగం తరపున ప్రగాఢ సంతాపాన్ని తెలియజేస్తు న్నామన్నారు. ఈ సంద ర్భంగా ఈ ఏడాది విధి నిర్వహణలో దేశవ్యాప్తంగా ప్రాణాలు కోల్పోయిన 191 మంది వివిధ బలగాల పోలీసుల పేర్లను అధికా రులు చదివి వినిపించారు. అనంతరం పోలీస్ అమరవీరుల స్థూపం వద్ద కలెక్టర్ తో పాటు ఇతర అతిథులు పుష్పగుచ్చాలు ఉంచి పోలీస్ అమరవీరులకు శ్రద్ధాంజలి ఘటించారు. ఓపెన్ హౌస్ కార్యక్రమంలో భాగంగాసైబర్ నేరాలు, డ్రగ్స్, ట్రాఫిక్ నియంత్రణ, పోలీసు డాగ్స్, భరోసా కేంద్రాల సేవలు, బీడీ టీం, ఆయుధ ప్రద ర్శనలు, పోలీస్ కళాబృందాలు, మొబైల్ ఫోరెన్సిక్ వాహనాల పని తీరుపై ఏర్పాటుచేసిన ప్రదర్శనలను ముఖ్య అతిథులు, విద్యా ర్థులు తిలకించారు. ఇటీవల నిజాంబాద్ జిల్లాలో విధినిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన కానిస్టేబుల్ ప్రమోద్ కుటుంబానికి అలం పూర్ ప్రాంతానికి చెందిన తిమ్మప్ప అనే వ్యక్తి రూ.50 వేల ఆర్థిక సహాయాన్ని ప్రకటించి, చెక్కును కలెక్టర్ బి. ఎం. సంతోష్ కు అందజేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన రక్తదాన శిబిరంలో పలువురుపోలీసులు, పౌరులు రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పి శంకర్, డిఎస్పి మొగిలయ్య, సిఐలు, ఎస్పైలు, ఇతర పోలీస్ అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## కురుమయ్య.. నీ కొండకు వస్తున్నామయ్యా

(మొదటి పేజీ తరువాయి)

**బ్రహ్మోత్సవాల ఏర్పాట్లపై సమీక్ష:** శ్రీ కురుమూర్తి స్వామి బ్రహ్మో త్సవాల ఏర్పాట్లపై నేడు జిల్లా కలెక్టర్ అధ్యక్షతన వివిధ శాఖల అధికారులచే సమీక్ష సమావేశాన్ని నిర్వహిస్తున్నారు. ఈ సమా వేశానికి ముఖ్యఅతిథిగా స్థానిక ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి హాజరవుతున్నట్లు దేవస్థాన చైర్మన్ గౌని గోవర్ధన్ రెడ్డి ఈవో మదనేశ్వర్‌రెడ్డిలు తెలిపారు.

## క్రీడాకారులు గెలుపు ఓటములను సమానంగా స్వీకరించాలి

(మొదటి పేజీ తరువాయి)

ప్రోత్సహించేందుకు ముందు వరుసలో ఉందన్నారు. జిల్లా, మండల స్థాయిల్లో గ్రౌండ్స్‌లను ఏర్పాటు చేసేందుకు సహకరిస్తా మన్నారు. అంతకుముందు క్రీడాకారులను పరిచయడం చేసుకు న్నారు. విన్నర్‌గా నిలిచిన మహబూబ్‌నగర్ జట్టును అభినందిస్తూ వారికి షీల్డులు, బహుమతులను అందజేశారు. అలాగే రన్నర్‌గా నిలిచిననిజాబాద్ జట్టుకు షీల్డులు, బహుమతులను అందజేశారు. మూడవ స్థానంలో నిలిచిన ఖమ్మం జట్టును అభినందిస్తూ షీల్డుల ను అందజేశారు. ఈ వాలీబాల్ టోర్నమెంట్‌కు సహకరించిన గ్రామ స్తులకు, ఎస్‌జీఎఫ్ సెక్రటరీ శారదాబాయి, ఫిజికల్ డైరెక్టర్ కె.రాములు, మండల విద్యాధికారి సుధాకర్‌లను ఈ సందర్భంగా వారు అభినందించారు. క్రీడాపోటీల్లో పాల్గొనేందుకు విచ్చేసిన ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డికి, రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసే నారెడ్డికి విద్యార్థులు పూల వర్షం కురిపిస్తూ స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన యువకులు, విద్యార్థులు, తిర్మలాపూర్ గ్రామస్తులు, వివిధ పార్టీల నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

## కళలను కాపాడుకోవాలి : సీఐ అశోక్ రెడ్డి

**నాగర్‌కర్నూల్‌ప్రతినిధి, అక్టోబర్21 ప్రభాతవార్త:** అంతరించిపో తున్న కళలను కాపాడుకోవడం మన అందరి బాధ్యత అని, పోలీ సు అమరవీరుల సంస్మరణ దినం సందర్భంగా కళాకారులు వారిని స్మరిస్తూ పద్యాలు గేయ రచనలు చేయడం అభినందనీయమని నాగర్‌కర్నూల్ సీఐ అశోక్ రెడ్డి అన్నారు. పోలీసు అమరవీరుల వారోత్సవ సందర్భంగా ఆదివారం కేసరి కళావేదిక నాగర్‌కర్నూల్ ఆధ్వర్యంలో ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా పద్య పఠన పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా నుండి అధిక సంఖ్య కళాకారులు పాల్గొని స్థానిక లహరి గార్డెన్స్ లో ఉదయం 10 గంటలకు ప్రారంభమై దాదాపు రాత్రి 8 గంటల వరకు పద్యాల పోటీలు నిర్వహించారు. ఈ కార్యకానికి ముఖ్య అతిథులుగా నాగర్‌కర్నూల్ సిఐ అశోక్‌రెడ్డి, ఎస్ఐ గోవర్ధన్‌లు ముఖ్య అతిథులుగా హాజరై విజేతలైన కళాకారులకు బహుమతు లతో పాటు మెమెంటోలు అందజేశారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా సిఐ అశోక్ రెడ్డి మాట్లాడుతూ మన సాంప్రదాయ కళలు అంతరించిపోతున్న సమయంలో ఇంతమంది కళాకారులు రావడం చాలా సంతోషం అదేవిధంగా కళల ద్వారా సమాజానికి ఉపయో గపడే నాటకాలు వేయాలని, యువత చెడు అలవాట్లకు బానిసలై వారి అమూల్యమైన జీవితాన్ని పాడుచేసుకుంటున్నారు. అదేవిధంగా ఇంత గొప్ప కార్యక్రమాన్ని నిర్వ హించిన కేసరి కళా వేదిక సభ్యులను అభినందించారని కేసరి కళా వేదిక అధ్యక్షులు తగిలి వెంకటపతి తెలిపారు. ఈ కార్యక్రమంలో కేసరికల వేదిక ఉపాధ్యక్షులు సింగం విజయ్‌గౌడు, క్రాంతి కుమార్ జిల్లా నాటక సమాజాల గౌరవ అధ్యక్షులు గుడిపల్లి నరసింహారెడ్డి, మరియు అధ్యక్షులు సత్యం, సీనియర్ కళాకారులు డి.రాములు, ప్రోగ్రాం ఆర్గనైజర్ గావ్యవహరించిన వ్యాస కళాక్షేత్రం ఫౌండర్ వేద వ్యాస్ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు

## రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి

**అయిజ అక్టోబర్21 ప్రభాతవార్త:** మండల పరిధిలోని బింగి దొడ్డి గ్రామ సమీపంలోని సోమవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో పట్టణానికి చెందిన మాల వీరేష్ రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన సంఘటన జరిగింది పోలీసులు తెలిపిన వివరాలప్రకారం పట్టణానికి చెందిన ఎం వీరేష్ తండ్రి మద్దిలేటి వయస్సు (33) సంవత్సరాలు వృత్తి స్కూల్ బస్ డ్రైవర్ గారి వృత్తి నిర్వహిస్తూ తన సొంత పనుల నిమిత్తం అకస్మాత్తుగా జరిగిన రోడ్డు ప్రమా దంలో ఆయన మృతి చెందినట్లు వారు తెలిపారు అయితే గుర్తు తెలియని వాహనం ప్రమాదంలో ఈ సంఘటన జరిగిందని ఈ విషయంపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేసినట్లు పోలీసులు తెలి పారు మృద్ధుడు భార్య సుజాత ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## ఇందిరమ్మ ఇల్లు పరిశీలన

**మద్దూర్, అక్టోబరు 21 ప్రభాతవార్త :** ఉమ్మడి మద్దూరు మండల పరిధిలోని మన్నాపూర్ గ్రామంలో నిర్మించిన ఇందిరమ్మ ఇళ్లను కొత్తపల్లి ఎంపీడీవో కృష్ణారావు పరిశీలించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పేదల కోసం ప్రత్యేక నిర్మిస్తున్న ఇల్లు నిర్మాణాల్లో పునాది వరకు సంక్షిప్తంగా నిర్మించిన లబ్ధిదారులకు బేస్మెంట్ క్యాప్చర్ పరిశీలించి లక్ష రూపాయలు వారి బ్యాంకు ఖాతాలో వేయబడతాయని హౌసింగ్ ఏఈ శాంత్ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి రాజు, గ్రామస్తులు శ్రీనివాస్ రెడ్డి, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.



కొండ దిగువన కర్పూర దీపాలను వెలిగిస్తున్న భక్తులు

## శ్రీకురుమూర్తి స్వామి దర్శించుకున్న భక్తజనం

**మహబూబ్‌నగర్ (చిన్న చింతకుంట) అక్టోబరు 21 ప్రభాతవార్త :** పల్లె ప్రజల ఆరాధ్య దైవంగా కొలవబడుతున్న శ్రీ కురుమూర్తి స్వామిని దర్శించుకునేందుకు భక్తులు భారీగా తరలి వచ్చారు. మంగళవారం దీపావళి అమావాస్యను పురస్కరించుకొని భక్తులు ఉదయం నుంచి ఆటోలు, ద్విచక్ర వాహనాలు, కాలినడకన శ్రీకురుమూర్తి కొండకు చేరుకున్నారు. కొండదిగువ నుంచి స్వామి వారి సన్నిధి వరకు ఉన్న ప్రధాన మెట్లపై బారులు తీరి శ్రీ కురుమూర్తి స్వామిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. కోరిన కోరికలు తీర్చే కొండంత రాయుడు శ్రీ కురుమూర్తి స్వామి అంటూ భక్తుల గోవింద నామస్మరణతో కాంచన గుహ పులకరించింది. స్వామివారి బ్రహ్మోత్సవాలు సందర్భంగా భక్తులకు ఎలాంటి ఇబ్బందులు పడకుండా ఏర్పాట్లు చేస్తున్నారు. మండల ప్రజలు దీపావళి సందర్భంగా తమఇష్ట దైవాలకు పిండివంటలు చేసి నైవేద్యంగా సమర్పించారు. గౌరీ నోములు సందర్భంగా కేదారి గౌరీ వ్రత పూజలను నిర్వహించి పిండి వంటలను నైవేద్యంగా సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. రాత్రి వేళల్లో తమ ఇళ్ల ముందు టపాసులు పేల్చి బంధుమిత్రులతో కలిసి సంతోషంగా దీపావళి పండుగను జరుపుకున్నారు.

## లక్ష్మీపూజలో పాల్గొన్న బిజెపి నాయకులు

**నారాయణపేట టౌన్, అక్టోబరు 21 ప్రభాతవార్త :** నారాయణపేట జిల్లా కేంద్రంలోని న్యూ టౌన్ బిల్డర్ కార్యాలయంలో సోమవారం రాత్రి జరిగిన దీపావళి, లక్ష్మీ పూజలో బిజెపి రాష్ట్ర సీనియర్ నేత రాష్ట్ర క్రమశిక్షణా సంఘం సభ్యుడు నాగరావు నామాజీ, జిల్లా బిజెపి కోశాధికారి సిద్ధి వెంకట్రాములు, జిల్లా లీగల్ సెల్ కన్వీనర్, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ నందు నామాజీ పాల్గొని పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా నాగరావు నామాజీ మాట్లాడుతూ దీపావళిని చెడుపై మంచి విజయం సాధించిన సందర్భంగా జరుపుకుంటారని అన్నారు. ఈ దీపావళి అందరి జీవితాల్లో వెలుగులు నింపాలని లక్ష్మీ దేవి కటాక్షం ఉండాలని ఆకాంక్షించారు. అనంతరం డా. సిద్ధి అర్చన, సిద్ధి అభిరామ్ వారిని శాలువాతో సన్మానించారు.

## టిప్పర్ ఢీకొని లారీ డ్రైవర్ మృతి



రోడ్డుపై నుంచి లారీని తొలగిస్తున్న దృశ్యం

**రాజాపూర్, అక్టోబరు 21 ప్రభాతవార్త:** ఓ టిప్పర్ ఢీకొని లారీ డ్రైవర్ మృతి చెందిన సంఘటన సోమవారం రాజాపూర్ మండల కేంద్రంలో చోటు చేసుకుంది. ఎస్ఐ శివానంద్ గౌడ్ తెలిపిన వివరాల ప్రకారం... తమిళనాడు రాష్ట్రానికి చెందిన లారీ తమిళనాడు నుంచి హైదరాబాద్ వైపు రబ్బరు లోడ్‌తో వెళ్తున్న క్రమంలో ముదిరెడ్డిపల్లి దాటిన అనంతరం ఓ టిప్పర్ సడెన్‌గా ఎదురురాగా లారీ టిప్పర్‌ను వెనక భాగంలో ఢీకొంది. దీంతో లారీ డ్రైవర్ గోవిందం ప్రాణాలు కాపాడుకునేందుకు ప్రయత్నించగా లారీ టైర్ల క్రిందపడి అక్కడికక్కడే మృతిచెందాడు. ప్రమాద సంఘటనకు చేరుకున్న పోలీసులు రోడ్డుపై ప్రమాదం జరిగిన లారీని తొలగించి ట్రాఫిక్‌ను క్లియర్ చేశారు. ప్రమాదానికి కారణమైన టిప్పర్ డ్రైవర్‌పై చర్యలు తీసుకుని తమకు న్యాయం చేయాలని మృతుడు గోవిందం కుమారుడు గౌషిక్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ శివానంద్ గౌడ్ తెలిపారు.

## చలో రాజ్‌భవన్‌ను విజయవంతం చేయండి

### బిసి పొలిటికల్ రాష్ట్ర కార్యదర్శి వివి గౌడ్

**పెబ్బేరు, అక్టోబరు 21 ప్రభాతవార్త :** 42% శాతం బీసీ రిజర్వేషన్ల కోసమై చలో రాజ్‌భవన్ రాష్ట్ర బీసీ పొలిటికల్ జేఏసీ ఆధ్వర్యంలో స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42శాతం రిజర్వేషన్ల కోసం ఈనెల 23న హైదరాబాద్ లోని రాజ్ భవన్ ముట్టడి కార్యక్రమం చేపట్టను న్నారు. జేఏసీ రాష్ట్ర చైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్ ఆధ్వర్యంలో చేపట్టిన ఈ కార్యక్రమానికి బీసీ సోదరులంతా హాజరు కావాలని విజ్ఞప్తి చేశారు. ఈ ఆందోళనకు అన్ని కులసంఘాలు, ప్రజా సంఘాలు, మేధావులు,పార్టీలకు అతీతంగా అన్ని రాజకీయ పక్షాలు మద్దతు ఇచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని బిసి పొలిటికల్ రాష్ట్ర కార్యదర్శి వి వెంకటన్న గౌడ్ పిలుపునిచ్చారు.

## షేక్ అలీషా తాతయ్య ఉర్సె షరీఫ్ ఉత్సవాల్లో పాల్గొన్న రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డా. జిల్లెల చిన్నారెడ్డి



**పెబ్బేరు, అక్టోబరు 21 ప్రభాతవార్త :** పెబ్బేరు పట్టణ కేంద్రంలో ముస్లిం మైనార్టీ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన షేక్ అలీషా తాతయ్య 39వ ఉర్స్ షరీఫ్ ఉత్సవాల్లో పాల్గొన్న రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డా. జిల్లెల చిన్నారెడ్డి దర్గాను దర్శించుకుని ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ కార్యక్రమంలో టీపిసిసి ప్రధాన కార్యదర్శి నందిమల్ల యాదయ్య, వనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాజేంద్రప్రసాద్ యాదవ్, వనపర్తి జిల్లా కోర్ట్ ప్లీడర్ కిరణ్ కుమార్, కాంగ్రెస్ పార్టీ నాయకులు తోమలపల్లె కృపాకర్ రెడ్డి, మహేశ్వర్ రెడ్డి, నందిమల్ల రాము, ముస్లిం మత పెద్దలు, ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

## పాత మైనర్ ఇరిగేషన్ కార్యాలయం భవనం కూల్చివేత



భవన కూల్చివేత పనులను పరిశీలిస్తున్న మున్సిపల్ కమిషనర్

**కల్వకుర్తి, అక్టోబర్ 21 ప్రభాతవార్త:** కల్వకుర్తి పట్టణ పరిధిలో పాత మైనర్ ఇరిగేషన్ కార్యాలయ భవనాన్ని కూల్చివేస్తున్న పనులను మంగళవారం మున్సిపల్ కమిషనర్ మహ్మద్ షేక్ పరిశీలించారు. కల్వకుర్తి పట్టణ పరిధిలో శివాజీ చౌరస్తా నందు ఉన్న పాత మైనర్ ఇరిగేషన్ కార్యాలయభవనము కూల్చివేసి, అక్కడ నూతనముగా మునిసిపల్ షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణం చేయుటకు ప్రతిపాదనలుగౌరవ ప్రత్యేక అధికారి, కల్వకుర్తి మున్సిపల్ కమిషనర్‌కు, అదరపు కలెక్టర్ నుంచి అనుమతులు మంజూరైనందున పాత మైనర్ ఇరిగేషన్ కార్యాలయ భవనమును కూల్చివేస్తున్నామని కమిషనర్ తెలిపారు.

## పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు

**అలంపూర్ అక్టోబర్ 21, ప్రభాతవార్త:** జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ మండలం నందు భీమవరం , ఉండవల్లి మండలం మెనిపాడు గ్రామలలో గాలికూంటూ వ్యాధినివారణ టీకాల కార్యక్రమం నిర్వహించడం జరిగింది. పశువైద్య, పశుసంవర్ధక సహాయ సంచాలకులు అలంపూర్ డాక్టర్.జి .వెంకట్ నారాయణ మాట్లాడుతూ, గాలికుంటూ వ్యాధి వచ్చిన పశువులలో నోటిలో, గిట్టల మధ్యలో పుండ్లు కావటం చొంగ కారటం, పశువు మేత తినకపోవటం,జ్వరం ఉండటం వంటి లక్షణాలు కనిపిస్తాయని,ఈ వ్యాధి సోకిన పశువును మంద నుంచి వేరుచేసి చికిత్స అందం చాలని,ప్రతి రోజు నోటిని గిట్టలని పొటాష్యామ్ పర్మాంగానేట్ లోషన్ తో కడగాలని,వ్యాధి సోకిన పశువుకు జొన్న సంకటి,జావా,వంటివి త్రాగిచాలని ఆయన అన్నారు. ఈ సందర్భంగా అలంపూర్ పశువైద్య అధికారి డా.కె.శంకరయ్య మాట్లాడుతూ పాడి పశువులలో ఈ వ్యాధి వలన పాలు తగ్గిపోవటం,చూడి పశువులు ఈసుకపోవటం అపుడప్పుడు మరణాలు కూడా సంభవిచటం జరుగుతుందని,గాలి కుంటూ వ్యాధి రాకుండా ముందుగానే టీకాలు వేయించుకోవాలని రైతులను కోరారు.ఈ కార్యక్రమంలో భాగంగా56 తెల్లపశువులు,97 గేదెలకు మొత్తంగా 153 పశువులకు గాలి కుంటూవ్యాధి నివారణ టీకాలు వేయటం జరిగిందని,ఈ కార్యక్రమంలో అలంపూర్ ఏరియా అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్.జి .వెంకట్ నారాయణ, అలంపూర్ మండల పశు వైద్య అధికారి డాక్టర్ శంకరయ్య, ఓఎస్ ప్రకాష్ గోపాలమిత్రలు ఠాగూర్ నాయుడు, సాములు , ప్రసాద్ గౌడ్ పశు వైద్య సిబ్బంది, పాడి రైతులు తదితరులు పాల్గొన్నారు.



# అక్రమాలు బయటపెడతాం

- ◆ గైరాన్, భూదాన్ భూముల పేరిట అక్రమాలు
- ◆ ప్రస్తుతం 23 మంది అక్రమార్కులకు నోటీసులు
- ◆ ఫిర్యాదులు నేరుగా లేదా 9392017899 నెంబర్‌కు వాట్సాప్ ద్వారా పంపాలి
- ◆ ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్‌రెడ్డి స్పష్టీకరణ



**జడ్చర్ల, అక్టోబరు 21 ప్రభాతవార్త:** ఉదండాపూర్ ప్రాజెక్టులో భాగంగా గతంలో చేసిన భూసేకరణకు సంబంధించిన పరిహారం చెల్లింపులో జరిగిన అక్రమాలన్నీ బయటపెట్టి, బాధ్యులైన ప్రతి ఒక్కరిపై చర్యలు తీసుకొనేలా చూస్తామని జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి తెలిపారు. ఈ అక్రమాలకు సంబంధించి కొంతమందికి ప్రస్తుతం నోటీసులు వచ్చాయని, వారితో పాటుగా భూములు లేకపోయినా గైరాన్, భూదాన్ భూములపై కూడా పరిహారాలు దిగమింగిన వారందరినీ బయటికి లాగుతామని హెచ్చరించారు. ఈ అక్రమాలకు సంబంధించిన బాధితులు, ప్రజలు కూడా తమ వద్ద ఉన్న సమాచారం కూడా తనకు అందించాలని కోరారు. ఉదండాపూర్ ప్రాజెక్టుకు సంబంధించిన భూసేకరణ పరిహారాల చెల్లింపులో భారీ అవినీతి జరిగిందని, అనేక అక్రమాలు చోటు చేసుకున్నాయని తాను గతంలో జరిగిన అసెంబ్లీ సమావేశాల్లో ప్రభుత్వానికి ఫిర్యాదు చేసానని మంగళవారం మీడియాకు విడుదల చేసిన ప్రకటనలో అనిరుధ్ రెడ్డి గుర్తు చేసారు. పోలేపల్లి సర్వే నెంబర్ 554 సర్వే నెంబర్ లో భూములు లేకపోయినా ఎకరానికి రూ.12 లక్షల చొప్పున అక్రమంగా పరిహారాలు పొందారనే విషయంగా రెవెన్యూ అధికారులు విచారణ చేసి ఈ ఒక్క సర్వే నెంబర్ మీదనే 23 మంది వ్యక్తులు అక్రమంగా రూ.3.84 కోట్ల రుపాయల పరిహారాన్ని దండుకున్నట్లు గుర్తించారని వెల్లడించారు.ఈ విషయంగా రెవెన్యూ అధికారిణి పద్మజ నిగ్గు తేల్చిన నిజం ఆధారంగా ప్రస్తుతం 23 మందికి నోటీసులు జారీ చేస్తున్నారని,వారు దిగమింగిన కోట్లాది రుపాయల మొత్తాన్ని రెవెన్యూ రికవరీ యాక్ట్ కింద వసూలు చేయడానికిచర్యలు చేపట్టారని వివరించారు. అయితే ఉదండాపూర్‌లో జరిగిన అనేక అక్రమాలలో ఇది ఒకటి మాత్రమేనని, ఇంకా బయటకు రావాల్సిన అక్రమాలు అనేకం ఉన్నాయని పేర్కొన్నారు. ఒకరి పేరిట ఉన్న పట్టా భూముల పరిహారాన్ని మరొకరి ఖాతాలోకిబదిలీ చేయడం,అసలు పట్టాదారులకు మొండి చేయి చూపడం మాత్రమే కాకుండా గైరాన్, భూదాన్ లకు సంబంధించిన భూముల పేరిట కూడా అక్రమార్కులు కోట్లు దండుకున్నారని విమర్శించారు. అప్పట్లో జడ్చర్ల తహసీల్దార్‌గా పని చేసిన లక్ష్మీనారాయణ, ఆర్ఐ సుదర్శన్‌రెడ్డి నేతృత్వంలోనే ఈఅక్రమాలు యధేచ్చగా జరిగాయనే ఆరో పణలు కూడా తనకు ప్రజలద్వారా వచ్చాయని తెలిపారు. పోలే పల్లిలో సర్వేనెంబర్.554 లోజరిగిన అక్రమాలపై 23మంది ప్రైవేటు వ్యక్తులతో పాటుగాఅప్పటి తహసీల్దార్, ఆర్ఐలకు కూడా షోకాజ్ నోటీసులు వచ్చాయని తనకు తెలిసిందన్నారు. కాగా ఉదండాపూర్ భూసేకరణలో అధికారులు, బీఆర్ఎస్ నేతల అక్రమాల కారణంగా నష్టపోయిన బాధితులు, వీటికి సంబంధించిన సమాచారం తెలిసినప్రజలు కూడా జరిగిన అక్రమాలకు సంబంధిం చిన వివరాలను తనకు అందించాలని అనిరుధ్‌రెడ్డి కోరారు.తమకు తెలిసిన సమాచారాన్ని క్లుప్తంగా కాగితాలపై రాసితనకు నేరుగా అందజేయాలని,తాను అందుబాటులో లేకపోతే తనక్యాంపు కార్యాలయంలో ఉండేపీఆర్వోకునేరుగా లేదావాట్సాప్ నెంబర్. 9392017899 ద్వారా గానీ సమాచారం అందించాలని ఎమ్మెల్యే సూచించారు.

## పాగుంట స్వామి బ్రహ్మోత్సవాలకు పట్టువస్త్రాలు సమర్పించిన ఎమ్మెల్యే



స్వామి వారికి పట్టు వస్త్రాలు తీసుకెళ్తున్న ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి

**గద్వాల టౌన్, అక్టోబర్ 21, ప్రభాతవార్త:** శ్రీపాగుంట లక్ష్మీ వేంకరేశ్వరస్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి, గద్వాల మార్కెట్ యార్డ్ చైర్మెన్ కురువ హనుమంతు స్వామివారినీ దర్శించుకుని, పట్టు వస్త్రాలను సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మంగళవారం గద్వాల నియోజకవర్గంలో కె.టిదొడ్డి మండలంలోని వెంకటాపురం గ్రామంలో వెలిసిన శ్రీపాగుంట వెంకటాపురం లక్ష్మీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్స వాలుకు ఎమ్మెల్యే, మార్కెట్ చైర్మెన్‌తో పాటు మరి కొంతమంది ముఖ్యతిదులు హాజరు కాగా వారికి వేదపండితులు పూర్ణకుంభ స్వాగతం పలికారు.అనంతరం ఆలయ ఏ ఓ పురేందర్ శాలువ కప్పి సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ. శ్రీలక్ష్మీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్స వాలు ప్రతి సంవత్సరం లాగానే ఈ సంవత్సరం కూడా అంగరంగ వైభవంగా నిర్వహించాలి అన్నారు. జాతరకు వచ్చే వివిధ ప్రాంతాల లోని భక్తులకు, ప్రజలకు అన్ని వసతులను కల్పించాలని, ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని రకాల సౌకర్యా లను కల్పించి ఎలాంటి అవాంఛిత సంఘటనలు జరగకుండా బ్రహ్మోత్స వాల జాతరను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ వ్యవసాయ మార్కెట్ యార్డ్ ఛైర్మన్ శ్రీధర్ గౌడ్, జెడ్పిటిసి రాజశేఖర్, మాజీ వైస్ ఎంపీపీ రామకృష్ణ నాయుడు,సింగిల్ విండో డైరెక్టర్ రఘ కుమార్ శెట్టి,మాజీ సర్పంచ్ ఆంజనేయులు,పార్టీ నాయకులు ఉరుకుందు,యుగంధర్‌గౌడ్, వెంకటన్నగౌడ్,శేఖర్‌రెడ్డి, నవీన్‌రెడ్డి, శ్రీధర్, చంద్రశేఖర్, రాజేష్, గోపాల్‌రెడ్డి, అమరేష్, తిక్కన,గోపి,తిమ్మప్ప, సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

## కష్టపడి సాధించిన విజయాలు యువతకు ఆదర్శం కావాలి

### డీఎస్పీగా ఎంపికైన సబిరెడ్డి సుదీప్ రెడ్డిని సన్మానించిన జిల్లా ఎస్పీ రావుల గిరిధర్



డీఎస్పీగా ఎంపికైన సబిరెడ్డి సుదీప్ రెడ్డిని సన్మానిస్తున్న ఎస్పీ

**వనపర్తి, అక్టోబరు21 ప్రభాతవార్త:** వనపర్తి జిల్లాకు గర్వకారణంగా నిలిచిన గ్రూప్1 విజేత సబిరెడ్డి సుదీప్ రెడ్డి ఇటీవల వెలువడిన ఫలితాల్లో డీఎస్పీ హోదాకు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా మంగళవారం జిల్లా పోలీసు కార్యాలయంలో సుదీప్ రెడ్డి జిల్లా ఎస్పీరావుల గిరిధర్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఎస్పీ ఆయనను శాలువాతో ఘనంగా సన్మానించి, భవిష్యత్తు సేవల కోసం శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పోలీసు సేవ ప్రజల నమ్మకాన్ని గెలుచుకునే సదవకాశం. విధి నిర్వహణలో నిష్పక్షపాతంగా, క్రమశిక్షణతో, సేవాభావంతో ప్రజలకు సేవ చేయడం ద్వారానే నిజమైన గౌరవం లభిస్తుంది. పోలీసు అధికారిగా మీరు రాబోయే కాలంలో ప్రజలలో విశ్వాసాన్ని నెలకొల్పి, శాఖకు గౌరవం తీసుకురావాలని కోరుకుంటున్నాను అన్నారు. అలాగే యువత కష్టపడి సాధించిన విజయాలు సమాజానికి స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. మనం చేసే ప్రతి నిర్ణయం ప్రజల జీవన ప్రమాణాలను ప్రభావితం చేస్తుంది కాబట్టి, బాధ్యతతో పని చేయాలి, మీ విజయాలు మరిన్ని యువతకు ప్రేరణగా నిలవాలని భవిష్యత్తు సేవల కోసం శుభాకాంక్షలు ఎస్పీ తెలిపారు. ఈ కార్యక్రమంలో డీసీఆర్బీ డీఎస్పీ ఉమామహేశ్వరరావు, పోలీసు సిబ్బంది, సబిరెడ్డి సుదీప్ రెడ్డి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి



ప్రజలకు అవగాహన కల్పిస్తున్న పోలీసులు

**నర్వ, అక్టోబరు 21 ప్రభాతవార్త:** ప్రజలు సైబర్ నేరాలు, దొంగతనాలు తదితర వాటిపై అప్రమత్తం గా ఉండాలని, ఆన్లైన్ మోసాలు,సామాజిక అంశాలపై అవగాహన కలిగి ఉండాలని నర్వ ఎఎస్సై మన్యం సూచించారు. జిల్లా ఎస్పీ డా. వినీత్ ఆదేశాల మేరకు మంగళవారం నర్వ మండల కేంద్రంలో ప్రజలకు సైబర్ నేరాలు తదితర వాటిపై అవగాహణ కార్యక్రమం నిర్వహించి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఏఎస్సై మన్యం మాట్లాడుతూ ప్రజలు, ప్రయాణికులకు, యువతకు సైబర్ నేరాలు, గంజాయి, డ్రగ్స్ వంటి మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని, రోడ్డు భద్రత నియమాలు, నూతన పోలీస్ చట్టాలు, బాల్యవివాహాలు, దొంగతనాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. ప్రస్తుతం సైబర్ నేరాలు వేగంగా పెరుగుతున్న నేపథ్యంలో ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఇంటర్నెట్, మొబైల్ యాప్‌లు, సోషల్ మీడియా వేదికగా మోసాలు జరిగే ప్రమాదం అధికంగా ఉందన్నారు. సాధారణంగా జరిగే సైబర్ నేరాలు ఫోన్ కాల్స్ ద్వారా బ్యాంక్ ఓటీపీ పాస్వర్డ్ అడిగి డబ్బు మోసాలు,ఫేక్ లింక్స్ క్లిక్ చేయించి పర్సనల్ డేటా దొంగతనం చేయడం, సోషల్ మీడియాలో ఫేక్ అకౌంట్లు ద్వారా మోసం, లావాదేవీలకు సంబంధించి ఫిషింగ్, స్మిషింగ్, విషింగ్ మోసాలు, అపరిచిత యాప్‌లు ద్వారా మొబైల్ హ్యాకింగ్ అవుతున్నాయని, అలాంటి వాటి పట్ల అప్రమత్తంగా ఉండాలని ఒకవేళ సైబర్ నేరానికి గురైతే 1930 టోల్ ఫ్రీ నెంబర్ కు సమాచారం ఇవ్వాలని తెలిపారు. బ్యాంక్ డిటైల్స్, ఓటిపిలు ఎవరితోనూ పంచుకోవద్దని, అనుమానాస్పద లింకులు క్లిక్ చేయవద్దని, ఫోన్‌కు వచ్చిన అపరిచిత లింకులు,మెసేజ్‌లను వెంటనే డిలీట్ చేయాలని, సోషల్ మీడియాలో వ్యక్తిగత సమాచారం పంచుకోకుండా ఉండాలని, ఫేక్ కాల్స్, మోసపూరిత లింకులపై తక్షణమే 1930 లేదా డబ్ల్యుడబ్ల్యుడబ్ల్యు.సైబర్‌క్రైమ్.జిఓవి.ఇన్ వెబ్‌సైట్‌లో ఫిర్యాదు చేయాలన్నారు. డౌన్‌లోడ్ చేసే యాప్‌లు ప్లే స్టోర్ లేదా, అపిల్ స్టోర్ నుంచే డౌన్‌లోడ్ చేసుకోవాలని, పబ్లిక్ వైఫై నెట్‌వర్క్‌లలో లావాదేవీలు చేయకూడదన్నారు. ప్రజలందరూ పై సూచనలు పాటించి సైబర్ మోసాల నుంచి తమను తాము రక్షించుకోవాలి. ఎలాంటి అనుమానాస్పద కార్యకలాపాలు కనిపించిన వెంటనే డయల్ 100 ద్వారా పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో నర్వ పోలీసులు నరసింహులు, నాగభూషణం, సురేష్ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## కాటమయ్య విగ్రహ ప్రతిష్ట మహోత్సవానికి రండి

### మంత్రులు, టిపిసిసి అధ్యక్షుడికి ఆహ్వానం పలికిన మున్సిపల్ మాజీ చైర్మన్ ఆనంద్‌గౌడ్



మంత్రి దామోదర రాజనర్సింహ, టిపిసిసి అధ్యక్షుడు మహేష్ గౌడ్‌కు ఆహ్వాన పత్రికను అందజేస్తున్న మహబూబ్‌నగర్ మున్సిపల్ మాజీ చైర్మన్ ఆనంద్ గౌడ్, చిత్రంలో ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి

**మహబూబ్‌నగర్ బ్యూరో, అక్టోబరు 21 ప్రభాతవార్త:** శ్రీశ్రీశ్రీ కంఠ మహేశ్వర స్వామి (కాటమయ్య) సురమాంబ శిల విగ్రహ స్థిర ప్రతిష్ట, వనంఎల్లమ్మ, వనం మైసమ్మల గౌడ కుల దేవతలు విగ్రహ ప్రతిష్ట కళ్యాణ మహోత్సవం ఈ నెల 24న మహబూబ్ నగర్ నగరంలోని దేవునిగుట్టపైన నిర్వహించనున్నారు. కార్యక్రమానికి రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజ నర్సింహ క్రీడలు, పశుసంవర్ధక శాఖ మంత్రి వాకిటి శ్రీహరి హైదరాబాద్ లోని మినిస్టర్స్ క్వార్టర్స్‌లో, తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు మహేష్ కుమార్‌గౌడ్‌ను, న్యూ ఎమ్మెల్యే క్వార్టర్స్‌లోని వారి నివాసంలో మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో మాజీ మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్, డిసిసి ఉపాధ్యక్షులు సత్తూరు చంద్రకుమార్ గౌడ్, నాయకులు శ్రీనివాస్ గౌడ్, కుమార్ గౌడ్ వారిని మర్యాదపూర్వకంగా కలిసి విగ్రహ ప్రతిష్ట మహోత్సవానికి ముఖ్య అతిథులుగా రావాలని ఆహ్వానిస్తూ ఆహ్వాన పత్రికను అందజేశారు.ఈ సందర్భంగా శ్రీశ్రీశ్రీ కంఠమహేశ్వర స్వామి (కాటమయ్య) సురమాంబ శిలా విగ్రహ స్థిర ప్రతిష్ట, కళ్యాణ మహోత్సవానికి హాజరవుతామని తెలిపారు. అనంతరం ఈ కార్యక్రమానికి ఇతర ముఖ్య నాయకులను ఆహ్వానించారు.

## ఘనంగా దీపావళి పండుగ వేడుకలు

**నారాయణపేట టౌన్, అక్టోబరు 21 ప్రభాతవార్త:** దీపావళి పండుగ వేడుకలను నారాయణపేట పట్టణంతో పాటు పరిసర ప్రాంతాల ప్రజలు సోమవారం ఘనంగా జరుపుకున్నారు. చిన్న, పెద్ద తారతమ్యం లేకుండా టపాసులు కాల్చి ఆనందో సాల మధ్య వేడుకల్లో పాల్గొన్నారు. పండుగ కు తీపి వంటకాలు ప్రత్యేకం. సాంప్రదాయబద్ధంగా ఉదయాన్నే లేచి కుటుంబ సభ్యులతో సహా నువ్వుల కట్టెను వెలిగించి ప్రతి ఒక్కరు తిప్పుకుంటారు. అనంతరం దేవాలయానికి చేరుకొని ప్రత్యేక పూజలు అనంతరం స్వామివారి ఆశీస్సులు పొందుతారు. అనంతరం పలువురు మాట్లాడుతూ దీపావళిని చెడుపై మంచి విజయం సాధించిన సందర్భంగా జరుపుకుంటా మన్నారు. దీపావళి అందరి జీవితాల్లో వెలుగు నింపాలని లక్ష్మీదేవి కటాక్షం అందరిపై ఉండాలన్నారు. పండుగ సందర్భంగా టపాసుల రేట్లు మండిపోయాయి. గత ఏడాదితో పోలిస్తే టపాసులు ధరలు అధికంగా ఉన్నాయని కొనుగోలుదారులు చెప్తున్నారు. రేట్లు పెరిగిన పండుగ సందర్భంగా కొనుగోలు తప్పదని అంటున్నారు.

## బనదేశ్వర స్వామి ఆలయంలో అమావాస్య పూజలు

**నారాయణపేట టౌన్, అక్టోబరు 21 ప్రభాతవార్త:** దీపావళి అమావాస్య సందర్భంగా మంగళవారం కళ బెళగుందె బనదేశ్వర దేవాలయంలో నిర్వాహకులు జంగమ దేవర మంత్రో చ్చారణలతో స్వామి వారికి ప్రత్యేక పూజలతో పాటు మహా అభిషేకం, బిళ్వార్చాన, అష్టోత్తర పూజలు, మహా మంగళహారతి, నైవేద్యం నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నప్రసాద వితరణ నిర్వహించారు. మహిళలు, భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి స్వామి వారిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

## ప్రజాసామ్యంలో ఓటు హక్కుకు అత్యంత ప్రాధాన్యత

### ఓటు చోరీకి వ్యతిరేకంగా సంతకాల సేకరణలో పాల్గొన్న కోస్గి మల్లేష్

**రాజాపూర్, అక్టోబరు 21 ప్రభాతవార్త:** కేంద్ర ఎన్నికల సంఘంపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ చేస్తున్న ఓటు చోరీ ఆరోపణలపై దేశ వ్యాప్త ప్రచారానికి హస్తం పార్టీ శ్రీకారం చుట్టిందని ఇందులో భాగంగానే మంగళవారం కాంగ్రెస్ పార్టీ రాజాపూర్ మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు కోస్గి మల్లేష్ ఓటు చోరీని వ్యతిరేస్తున్నట్లు సంతకం చేసి సంతకానికి సంబంధించిన ఛాంపియన్ పత్రాలను ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు సాయిబాబాకు డీసీసీ కార్యాలయంలో అందజేసిన్నట్లు తెలిపారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు హక్కుకు అత్యంత ప్రాధాన్యత ఉందని, ప్రజలు తమ ఓటు హక్కు ద్వారా ప్రభుత్వాలను నిర్ణయిస్తారని అన్నారు. ఎంతో ప్రాధాన్యత కలిగిన ఓట్ల వ్యవస్థను కేంద్ర ఎన్నికల సంఘం సహకారంతో బీజేపీ కలుషితం చేస్తుందని అన్నారు.కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు రాహుల్ గాంధీ చేస్తున్న ఓటు చోరీ ఉద్యమంలో భాగస్వాములు కావాలని ఈ సందర్భంగా రాజాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షులుకోస్గి మల్లేష్ కోరారు.

## కొనసాగుతున్న పశువైద్య శిబిరాలు

**భూత్పూర్,అక్టోబర్ 21,ప్రభాతవార్త :** భూత్పూర్‌లో వారం రోజుల క్రితం ఆరంభమైన పశువైద్యశిబిరాలు విజయవంతంగా కొనసాగుతున్నాయి. పశువుల్లో తరచు వ్యాపించే గాలికుంటు వ్యాధుల నివారణ కోసం మండల పశువైద్యశాఖ ఆధ్వర్యంలో ఈ పశువైద్య శిబిరాలు ఈ నెల 15నుంచి మండల వ్యాప్తంగా కొనసాగుతున్నాయి.ఇందులో భాగంగా మంగళవారం భూత్పూర్ మండలంలోని తాటికొండ,పాతమొల్గర,వసురాంతండాలలో వైద్య శిబిరాలు నిర్వహించి 102ఆవులు,211గేదెలకు మొత్తం 313 పశువులకు టీకాలు వేసినట్లు భూత్పూర్ మండల పశువైద్యాధికారి డాక్టర్ బి మధుసూధన్‌గౌడ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో వీఎల్ఓ షేక్‌జాన్,జెవీఓ శ్రీను,ఎల్ఎస్ఎ రాజశేఖర్, ఓఎస్‌లు వెంకటేష్, చిన్నమల్లయ్య,గోపాలమిత్ర చెన్నయ్య తదితరులు పాల్గొన్నట్లు డాక్టర్ మధుసూధన్‌గౌడ్ తెలిపారు.

## టోర్నమెంట్‌కు సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు

### ◆మండల విద్యాధికారి సుధాకర్

**రాజాపూర్, అక్టోబరు 21 ప్రభాతవార్త:** రాజాపూర్ మండల పరిధిలోని తిర్మలాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో రాష్ట్ర స్థాయి ఎస్‌జీఎఫ్ అండర్ 17 బాలికల వాలీబాల్ టోర్నమెంట్ విజయవంతం అయ్యేందుకు కృషి చేసిన ప్రతి ఒక్కరికి మండల విద్యాధికారి సుధాకర్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ టోర్నమెంట్ సక్సెస్ అయ్యేందుకు సహకరించిన ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డితో పాటు రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేనారెడ్డికి అలాగే తిర్మలాపూర్ గ్రామ యువకులకు, పెద్దలకు, మండల ప్రజలకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ఉమ్మడి పది జిల్లాల నుంచి ఆటల పోటీలు నిర్వహిస్తే అందులో మన జిల్లాకే మొదటి బహుమతి రావడం పట్ల ఆయన సంతోషం వ్యక్తం చేశారు. టోర్నమెంట్ నిర్వహణకు కృషి చేసిన ఎస్‌జీఎఫ్ సెక్రటరీ శారదా బాయి, ఫిజికల్ డైరెక్టర్, టోర్నమెంట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ కె.రాములు, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులకు ప్రత్యేకంగా అభినందనలు తెలియజేశారు.

## రైతులకు కపాస్ కిసాన్‌పై అవగాహన

**ధన్వాడ, అక్టోబరు 21 ప్రభాతవార్త:** ధన్వాడ మండలంలో ధన్వాడ, గున్ముక్ల, కొండాపూర్ రైతు వేదికలో వీడియో కాన్ఫరెన్స్‌లో భాగంగా రైతులకు కపాస్ కిసాన్ యాప్ గురించి అవగాహన కల్పించడం జరిగింది. అదే విధంగా ఫోన్ నెంబర్ అప్డేట్ గురించి చెప్పడం జరిగింది. పత్తి పంట వేసిన ప్రతి రైతు కపాస్ కిసాన్ యాప్ ద్వారా స్లాట్ బుకింగ్ చేసుకోవాలి. పత్తి రైతులు వారి ఆధార్ లింక్ ఉన్న మొబైల్ నెంబర్ ను సంబంధిత ఏఈఓని సంప్రదించి సరిచూసుకోవాలి, రైతు యొక్క మొబైల్ నెంబర్ తప్పుగా ఉంటే యాప్ లో ఓటిపి రాదు, కావున రైతులు మీ మొబైల్ నెంబర్ తప్పుగా ఉంటే సంబంధిత వ్యవసాయ విస్తరణ అధికారి ( ఏఈఓ )వద్ద మొబైల్ నెంబర్ ను అప్డేట్ చేయించుకోవాలి. పత్తి రైతులు సీసీఐ (సిసిఐ) ద్వారా పత్తిని మిల్లుల్లో విక్రయించి మద్దతు ధర పొందాలి. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి జాన్ సుధాకర్, మండల వ్యవసాయ అధికారి నవీన్ కుమార్, వ్యవసాయ విస్తరణ అధికారులు సైమన్, రాజు, భరద్వాజ్ రైతులు పాల్గొన్నారు.

## 108 అంబులెన్స్ వాహనంలో గర్భిణీ ప్రసవం

**మక్తల్ టౌన్, అక్టోబరు 21 ప్రభాతవార్త :** మక్తల్ మండలం దాదానపల్లి గ్రామానికి చెందిన మంజులకు నెలలు నిండడంతో పురిటి నొప్పులు రావడంతో ఆశ వర్కర్ 108 వాహనానికి సమాచారం ఇచ్చారు. సమాచారం అందుకున్న 108 సిబ్బంది వెంటనే స్పందించి దాదన్ పల్లి గ్రామంలోని గర్భిణి స్త్రీని 108 వాహనంలో మక్తల్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గం మధ్యలో మంజులకు పురిటి నొప్పులు అధికం కావడంతో 108 వాహనంలోనే ఈఎంటి శేఖర్ పైలట్ అనిల్ గర్భిణీ కుటుంబ సభ్యుల సహాయంతో అంబులెన్స్‌లోనే సుఖ ప్రసవం చేశారు. దీంతో గర్భిణీ మంజుల పండంటి ఆడబిడ్డకు జన్మనిచ్చింది. తల్లి బిడ్డను ఏరియా హాస్పిటల్ మక్తల్‌లో చేర్పించారు. అక్కడి వైద్యులు తల్లి బిడ్డను పరిశీలించి తల్లి బిడ్డ ఆరోగ్యంగా క్షేమంగా ఉన్నారని తెలిపారు. సమయస్ఫూర్తితో గర్భిణీకి సుఖప్రసవం చేసిన 108 సిబ్బంది ఈ.ఎం.టి శేఖర్ పైలెట్ అనిల్‌ను కుటుంబ సభ్యులతో పాటు ఆసుపత్రి వైద్యులు అభినందించారు.